بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి
3
సంచిక
46-47
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

15 - 22 నవంబర్ 2018, 06 - 13 రబిఉల్ అవ్వల్ 1440, హి.ఖ, 15 - 22 నబూవ్వత్ 1397, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰہَ وَذَرُوۡا مَا بَقِیَ مِنَ الرِّبٰۤوا اِنۡ کُنۡتُمۡ مُّؤۡمِنِیۡنَ ○ فَاِنۡ لَّمۡ تَفۡعَلُوۡا فَاۡذَنُوۡا بِحَرۡبٍ مِّنَ اللّٰہِ وَرَسُوۡلِہٖ

''ఓ విశ్వాసులారా! మీరు (నిజముగా) విశ్వాసులే అయినచో అల్లాహ్‌కు భయపడుము. వడ్డీని నిశ్శేషముగా వదిలి పెట్టుము. మీరు ఇట్లు చేయనిచో అల్లాహ్‌తో అతని ప్రవక్తతో యుద్ధము చేయవలసి వచ్చునని తెలుసు కొనుడు. **(బఖ్రహ్ : 279-280)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ముసల్మానులకు ఇచ్చిన రెండవ మార్గదర్శకము సున్నత్. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణల విధానము. వాటిని వారు (స) పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను విపులికరించి ఆచరించి చూపడమైనది. సున్నత్ మరియు అహదీసులు రెండు ఒకటే అనే తప్పుడు భావన కలుగ కూడదు. ఎందుకనగా అహదీసులు వంద నూటమాబై సంవత్సగాల తరువాత కూర్పుచేయబడినవి.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఒక వ్యవస్థకు తగిన దిశానిర్ధేశం లేకుండా అసలు ఈ ప్రపంచములో ఏ వ్యవస్థ ఏర్పడలేదు. అందుకే లక్ష్య సాధకులు తమ లక్ష్యము కోసం సరైన మార్గమును ఎంచుకోవడం వారి ప్రథమ కర్తవ్యం. ఏ విధముగానైతే ప్రపంచ సాఫల్యమును సాధించుటకై అనుసరించుటకు ఒక సరైన మార్గదర్శకము కావలెనో అదే విధముగా దైవమిత్రుడనబడుటకు, దేవుని ప్రేమాభిమానాలు మరియు అనుగ్రహములను పొందుటకు ఒక మార్గదర్శకపు ఆవశ్యకత పూర్వపు కాలం నుండియే గలదు. అందుకోసమే ఫాతిహా అధ్యాయము తరువాత రెండవ అధ్యాయమైన బఖరహ్ అధ్యాయపు ప్రారంభములో హుదన్ లిల్ ముత్తఖీన్ అని తెలుపడం జరిగింది. అనగా మేము తెల్పునట్టి మార్గము అనుగ్రహములను కల్పించునట్టి మార్గము. కావున ఈ దుఆ అనగా ఎహ్దినస్సిరాతల్ ముస్తఖీమ్ ఒక పరిపూర్ణమైన దుఆ. ధార్మిక ప్రాపంచిక కష్టాల సమయంలో వాటిని దూరం చేసుకొనుటకు అన్నింటికన్న ముందు మానవుడు అన్వేషించవలసిన మొదటి మార్గం సన్మార్గమేనని ఈ దుఆ మానవులందరికి గుర్తు చేస్తుంది. అనగా సులువుగా ఆ స్థావరం వరకు చేరుటకు చక్కటి, చదునైన మార్గంను అన్వేషించవలెను. ఆపై హృదయము కూడ అన్ని రకాల అనుమానాల నుండి పూర్తి దూరముగా ఉండాలి. కాని ఇంజీల్ మార్గదర్శకం ప్రకారం రొట్టెలు యాచించువాడు దైవప్రసన్నతను పొందు మార్గమును పొందలేడు. అతని లక్ష్యము కేవలం రొట్టెలు పొందడమే. అతనికి రొట్టెలు లభించినచో అతనికి దేవునితో ఎం పని ఉండును. ఈ కారణం చేతనే క్రైస్తవులు సన్మార్గం నుండి వైదొలిగారు. ఎంతో సిగ్గుచేటు అయినా సిద్ధాంతంను అనగా మానవున్ని తమ ఆరాధ్యదైవముగా మలుచుకున్నారు. ఇతర ప్రవక్తల కన్న మరియమ్మ కుమారుడైన ఏసులో ఎలాంటి ప్రత్యేకతలు ఉన్నాయని వారిని దేవుడిని చేశారో నాకు అర్థం కావడం లేదు. అద్భుతాల విషయానికి వచ్చినచో వీరి కన్న ఇతర ప్రవక్తలు అత్యధిక అద్భుతాలను చూపించారు. ఉదా॥ మోసే ప్రవక్త, యస్అ ప్రవక్త, ఏలియా ప్రవక్త ఎవరి చేతిలో నా ప్రాణం ఉన్నదో అతని సాక్షిగా తెల్పుచున్నాను ఒకవేళ నేను పొందిన ఈ కాలంను మరియమ్మ కుమారుడైన ఏసు పొందినచో నేను చేసి చూపిన పనులను అతడు చేసి చూపేవాడు కాదు. నా ద్వారా ప్రదర్శితమైన సంకేతములు అతని ద్వారా ఎన్నడు ప్రదర్శితమయ్యేవి కావు. దైవానుగ్రహమును తనపై కన్న అధికముగా నాపై కురవడంను చూసేవారు. నా స్థాయియే ఇలాంటే నేను ఏ మహోన్నత సందేశహరుడికి శిష్యుడనని తెల్పుకుంటున్నానో ఆ మహోన్నత సందేశహరుడి స్థాయి ఏ స్థాయిలో ఉండునో ఒక్కసారి ఆలోచించండి. జాలిక ఫజులుల్లాహి యూతిహి మన్‌యు షాహు. ఇక్కడ ఎలాంటి ఈర్ష్య, అసూయలను వ్యక్త పర్చవలసిన అవసరం లేదు. అల్లాహ్ ఆశించునదే జరుగును. అతని ఆకాంక్షను వ్యతిరేకిస్తూ ఒక సామాన్య మానవున్ని దైవంగా మలుచుకొనువారు కేవలం దురదృష్టవంతులే గాకా మరణించి నరకంలో ప్రవేశించును. తనను తాను నాశనం చేసుకొందురు. ఒక మహోన్నత సందేశహరున్ని స్వీకరించని వారు నాశనమగుదురు. దేవుని మార్గలన్నింటిలో నేనే చివరి మార్గమును , నన్ను గుర్తించిన వారు అదృష్టవంతులు. అతని అని తేజస్సులలో చివరి తేజస్సును. నన్ను వదిలివేయువాడు దురదృష్టవంతుడు. ఎందుకనగా నేను లేని ప్రతి చోటు అంధాకారమయమే.

ముసల్మానులకు ఇచ్చిన రెండవ మార్గదర్శకము సున్నత్. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణల విధానము. వాటిని వారు (స) పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను విపులికరించి ఆచరించి చూపడమైనది. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్‌లో స్పష్టముగా ఐదు పర్యాయముల నమాజ్‌ల యొక్క రకాతులను ఉదయం వేళ ఎన్ని చదువవలెను, మధ్యాహ్నం వేళ ఎన్ని రకాతులు చదువవలెనని ఖచ్చితముగా ఎక్కడ లభించదు. కాని సున్నత్ ఈ విషయాలన్నింటిని విపులీకరించి తెల్పినది. అంతమాత్రమునా సున్నత్ మరియు అహదీసులు రెండు ఒకటే అనే తప్పుడు భావన కలుగ కూడదు. ఎందుకనగా అహదీసులు వంద నూటమాబై సంవత్సరాల తరువాత కూర్పుచేయబడినవి. కాని సున్నత్ మాత్రం పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలతో పాటు వెలుగులోకి వచ్చాయి. పవిత్ర ఖుర్ఆన్ తరువాత ముసల్మానులపై సున్నత్ చాలా పెద్ద ఉపకారం చేసింది.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 59-61)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**వార్షిక ఇజ్తిమా మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 2018 శుభ సందర్భమున హజ్రత్ అఖ్దస్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సందేశము.**

ప్రియమైన మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ సభ్యులారా!

ఈ సంవత్సరం కూడ తమరికి తమ వార్షిక ఇజ్తిమా నిర్వహించు అనుగ్రహము లభించుచున్నది. అల్‌హందులిల్లాహ్. దీనిని అల్లాహ్ తఆలా అన్ని విధాలా జయప్రదం చేయుగాక! పాల్గొను వారందరికి దీనిని సద్వినియోగం చేసుకొనుటకు అనుగ్రహించు గాక! ఆమీన్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు అనుగ్రహము మీకు లభించుట అల్లాహ్ తఆలా గొప్ప ఉపకారము. తాము ఈ ప్రపంచమును వీడివెళ్ళు బాధాకరమైన వార్త తమ జమాఅత్‌నకు తెలుపుచు ఈ క్రింది శుభవార్త కూడ వారందించిరి.

"వ్యతిరేకుల రెండు ఆనందములను పటాపంచలు చేయుటకు అల్లాహ్ తఆలా రెండు శక్తులను ప్రదర్శించుట అల్లాహ్ తఆలా ప్రాచీన అనవాయితి. తన ప్రాచీన పద్ధతిని ఇప్పుడు వీడుట అసంభవం. కనుక నేను మీకు తిలిపిన విషయము వలన దుఖించకుము. మీ మనసులు గాయపడకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ శక్తిని కూడ చూచుట తప్పనిసరి. దాని రాకతో మీకు మేలు కలుగును. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు ఆ పరంపర కొనసాగును."

*(రిసాలా అల్ వసియ్యత్‌రూహానీ ఖజాయిన్ సంపుటి 20 పుట 305)*

అహ్మదియ్య ఖిలాఫత్‌తో మీరు సంబంధము కలిగి వున్నందున మీకు శుభాకాంక్షలు. ఎందుకనగా అది ప్రళయ దినము వరకు గొప్ప వైభవముతో కొనసాగును. ఈ శుభకరమైన వ్యవస్థ లేనిదే ధార్మిక ప్రగతి కొనసాగదు. ఇది లేనిచో జమాఅత్‌లో ఐక్యత కూడఅదృశ్యమగును. ఖిలాఫత్ శుభము వల్లనే ప్రపంచ వ్యాప్తంగా ఇస్లాం అందమైన బోధన అందుచున్నది. ఎమ్.టి.ఏ. ద్వారా వర్తమాన ఖలీఫాతో జమాఅత్ సంబంధము క్షణ క్షణం దృఢమగుచున్నది. అల్లాహ్ తఆలా సహాయ, సహకార దృశ్యములను మనము అన్ని విధాలా తిలకించుచున్నాము. ఇస్లాం మొదటి కాలములో ప్రపంచ కోరికలు అధికమైనప్పుడు ఖిలాఫత్ అను వరము వెనక్కి తీసుకోబడెను. ఇప్పుడీ శుభమును అల్లాహ్‌తఆలా తప్పక కొనసాగించును. ఇన్‌షాఅల్లాహ్. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిత్తుననే ప్రతిజ్ఞను పూర్తి చేయనివారు,ఖిలాఫత్ వరమునకు అల్లాహ్ తఆలా విధించిన నియమములను పాటించని వారు దీనిని కోల్పోవుదురు. కావున మీరీ వరమును గౌరవించండి! ఖిలాఫత్ ప్రాముఖ్యత,దీని శుభములను తమ కుటుంబ సభ్యులకు తెలుపండి! అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు మనము ఖిలాఫత్‌ను రక్షించుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించు వారితోనే ఖిలాఫత్ వాగ్దానము గలదని గుర్తుంచుకోగలరు. **"యఅబు దునని"** అనగా వారు నన్ను ప్రార్థింతురనేది మొదటి హక్కు. ఈ వరముతోలబ్ది పొందాలంటే ఐదు పూటలు తమ నమాజులను రక్షించుకోండి!ఈ అనివార్య ప్రార్థనను నిర్ణీత సమయములో సలుపుట తప్పనిసరి అని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. హదీసులలో కూడ నమాజ్ గురించి గట్టి ఆదేశము గలదు. ఒక సారి ఒక సామెత ద్వారా నమాజ్ ప్రాధాన్యతను ఆన్‌హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి. ఒకరి ఇంటి ముందట ఒక కాలువ ప్రవహించుచున్నది. అతడు అందులో ప్రతి రోజు ఐదు పూటలు స్నానము చేయుచున్నచో అతని శరీరముపై దుమ్ము ధూళి వుండునని మీరు భావింతురా!అనుచరులు ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! ఎలాంటి ధూళి వుండదు. బదులుగా వారిట్లనిరి. ఐదు పూటల నమాజుల సామెత ఇలాగే వుండును. వాటి ద్వారా అల్లాహ్ తఆలా పాపములను క్షమించును, లోపములను దూరము చేయును. *(సహీ బుఖారి, కితాబ్ మవాఖీతుస్సలాత్)*

మస్జిదులను జనా వాసాలుగా మార్చుటకు కూడ శ్రద్ధ వహించవలెను. నమాజులను సామూహికంగా సలుపవలెనని ఇస్లాం పురుషులను ఆదేశించెను. దీనిచే ఐక్యత ఏర్పడును.ఒంటరిగా చదివే నమాజ్ కంటే సామూహిక నమాజ్‌నకు 27 రెట్లు అధిక పుణ్యము లభించునని ఒక హదీసులో గలదు. ఒక విశ్వాసి నమాజ్ పట్ల ఒక సారి సంకల్పించినప్పుడు మరెన్నడు దానిని సలుపుటలో సోమరితనమును ప్రదర్శించకూడదు. మానవుడు స్థిరమైన మనసుతో నమాజ్ సలిపినప్పుడు అతనికి దాని అభిరుచి కూడ ప్రసాదించబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నమాజులను క్రమం తప్పకుండా సలుపండి. పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌లో నిమగ్నమై వుండుము. ప్రజల హక్కులను రక్షించుము. ఎవరిని దుఖమునకు గురి చేయకుము. నీతి నిజాయితిలో ప్రగతి సాధించుము. అల్లాహ్ తఆలా అన్ని రకాలుగా కరుణించును. ఇంట్లో నమాజులను తప్పక పాటించాలని స్త్రీలకు కూడ ఉపదేశించుచుండుము."

*(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 434)*

కనుక తాము స్వయంగా నమాజులను క్రమం తప్పకుండా సలుపుచు తమ భార్యా పిల్లలకు కూడ సూచించుచుండుము.

తమ సంతానమునకు శిక్షణ ఇచ్చు మరో మాధ్యత అన్సారుల్లాహ్‌పై గలదు. తమ సంతానమును ధార్మిక సేవకులుగా మార్చాలని, వారి శిక్షణకు చింతించవలెనని, వారి విశ్వాసాల సంస్కరణ, ప్రవర్తనలను చక్కదిద్దవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అనుచరులను ఉపదేశించిరి. సంతానము కలుగక ముందే భార్యాభర్తలు సత్కర్మలు ఆచరించాలని వారు ఆశించేవారు.

ఒక కథనమిట్లు గలదు. నేను సందేశము అందించుచున్న వ్యక్తికి ముగ్గురు భార్యలు గలరు. కాని సంతానము కలుగలేదు. హుజూర్ దుఆతో అతని మొదటి భార్యకు కుమారుడు జన్మించినచో బైఅత్ చేసిజమాఅత్‌లో చేరుతానని తెలిపినట్లు ఒక అహ్మది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఉత్తరము వ్రాసెను. హుజూర్ దుఆ చేశారు. జకరియ్యా (ప్రవక్త) గారి పశ్చత్తాపము వహించినచో మీకు కుమారుడు జన్మించునని వారికి సమాధానము వచ్చెను. సదరు వ్యక్తి అధర్మ జీవితమును వీడిరి. మద్యపానము, లంచగొండి తనమునకు స్వస్తి పలికి నమాజులను అలవర్చుకొనిరి. హుజూర్ దుఆతో అల్లాహ్ తఆలా వారికి కుమారున్ని ప్రసాదించెను.

(సారాంశము రివాయత్ నం.241 సీరతుల్ మహ్దీ సంపుటి 1)

తల్లిదండ్రులు సత్కర్మలలో ఆదర్శముగా నిలువవలెను. పుణ్యమునకు అల్లాహ్ తఆలా ఫలితమందించును. సత్యవంతులు, సత్పురుషుల పుణ్యమునకు బదులుగా వారి సంతానమును అనుగ్రహించుట కూడ అల్లాహ్ తఆలా పద్ధతే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"తల్లిదండ్రులు సంతానము కొరకు ఉత్తమ, గొప్ప ఆదర్శముగా నిలిచే పనులు చేయవలెను. ఇందుకు ప్రప్రథమంగా తమను తాము సంస్కరించుకొనుట అనివార్యము. మీరు నిష్ఠాపరత, దైవభీతిలో గొప్ప స్థాయికి చేరి, అల్లాహ్ తఆలాను రాజీ పరచకున్నచో మీ సంతానముతో కూడ అల్లాహ్ తఆలా మంచిగా వ్యవహరించుననే నమ్మకము గలదు. ఖిజర్, మూసా అలైహిమస్సలాం గార్ల ఒక సంఘటన పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ప్రస్తావించబడెను. వారిద్దరు కలిసి అనాథల ఒక గోడను పునర్మించిరి. అక్కడ " **వకాన అబుహుమా స్వాలిహన్** " అనగా వారి తండ్రి సత్యవంతుడని అల్లాహ్ తఆలా తెలిపెను.వారు (కమారులు) ఎట్లుండిరో తెలుపలేదు. ఈ లక్ష్యమును చేధించగలరు. సంతానము పట్ల పుణ్యమును సదా కోరుకొనుము." *(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 444-445)*

ఈ సత్యోపదేశములను ఆచరించుటకు అల్లాహ్ తఆలా తామందరిని అనుగ్రహించుచు తన శుభములతో సత్కరించు గాక!

(ఆమీన్).

# జుమా ప్రసంగము

అల్లాహ్‌ను పరలోక దినమును విశ్వసించి, ప్రార్థనలు (నమాజ్) సలుపుచు, దానములు (జకాత్) చేయుచు, అల్లాహ్‌కు తప్ప ఎవరికి బయపడని వారే అల్లాహ్ మస్జిద్‌లలో చేరుటకు అర్హులు. వీరు తొందరలో మార్గదర్శనము పొందిన వారిలో పరిగణింపబడుదురు.

ఈ నగరములో అల్లాహ్ తాలా మనకు మొదటి మస్జిద్‌ను నిర్మించుటకు అవకాశమును కల్పించెను. నేడు దాని ప్రారంభోత్సవము జరుగుచున్నది. అల్‌హందులిల్లాహ్. ప్రాపంచిక భవనములు లేదా ప్రాపంచిక లాభములు పొందుటకు నిర్మించబడిన భవనములను ప్రారంభించే సందర్భమున ఈ దేశీయులు ప్రాపంచిక, బాహ్య వినోద కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. మేము ఈ భవనముతో ఫలానా ఫలానా ప్రాపంచిక లాభములను పొందుతామని ప్రకటిస్తారు. కాని మనము మస్జిద్‌లను ప్రారంభించినప్పుడు , మనము మస్జిద్ నిర్మించినప్పుడు అల్లాహ్ తాలా ప్రీతిని పొందు ఉద్దేశముతో నిర్మిస్తాము. ఇందుకై మనము మన ఉద్దేశమును లక్ష్యమును కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటయే చేసుకోవలెను. అల్లాహ్ తాలా ఆదేశించిన విషయములను పాటించుట అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు అనివార్యము.

కావున మనము ఈ దుఆ చేస్తుండాలి. ఓ అల్లాహ్! మమ్ములను సంపూర్ణ విశ్వాసులుగా తీర్చుదిద్దుము అని అల్లాహ్‌ను భక్తి శ్రద్ధలతో వేడుకోవలెను. ఎందుకనగా విశ్వాసిగా మారడం కూడ అల్లాహ్ అనుగ్రహముపైనే ఆధారపడి యున్నది. అందుకోసమే అతనిని వేడుకోవడం వలనే ఈ స్థాయి లభించును.

ఫ్లాడెల్ఫియాలో మేము ఒక అందమైన మస్జిద్‌ను నిర్మించినామని ఆనందించకూడదు. దాని హక్కును చెల్లించుటకు ప్రయత్నిస్తూ అల్లాహ్ సన్నిధిలో సాష్టాంగపడినచో అప్పుడు ఈ వార్తను వినువారు అల్లాహ్ ప్రీతి కొరకు వీరు మస్జిద్‌ను నిర్మించినారు మరియు దాని హక్కును నెరవేర్చుటకు అన్నివిధాలుగా ప్రయత్నిస్తున్నారు అని చెప్పుకొందురు. అప్పుడే మార్గదర్శకము పొందినవారిలో మరియు అల్లాహ్ ప్రీతిని పొందువారిలో, అల్లాహ్ సంతోషమును పొందువారిలో చేర్చబడుదుము. కావున ఈ ఆలోచనలను మనలో ప్రతి ఒక్కరు తమలో కల్గించుటకు ప్రయత్నించవలెను. ఈ ఆలోచనలు మనలో కల్గినప్పుడు, ఇందుకై మనము కృషి చేసినప్పుడు ఈ మస్జిద్ శుభముల నుండి దాని అనుగ్రహములను నుండి ఈ ప్రపంచములోనే ప్రయోజనం పొందు వారమగుదుము.

ఈ మస్‌జిద్ స్థలము 2007 సం॥లో కొనుగోలు చేయబడెను. ఆరు సంవత్సరాల తరువాత అనగా 2013 సం॥లో ఇందులో పనులు మొదలైనవి. ఆ తరువాత కొన్ని ఆటంకములు ఎదురైనవి. మొత్తానికి ఈ సం॥ ఇప్పుడీ మస్‌జిద్ పూర్తయినది. 8.1 మిలియన్ డాలర్లు ఖర్చు అయినవి. ఇందులో స్థానిక జమాఅత్ 2 మిలియన్ల 4 లక్షల 35 వేల కంటే ఎక్కువ డాలర్లు చెల్లించగా ఒక మిలియన్ 2 లక్షల 43వేల కంటే ఎక్కువ అమెరికాలోని ఇతర జమాఅత్‌లు చెల్లించినవి. 4 మిలియన్ల 4 లక్షల 78 వేల కంటే ఎక్కువ డాలర్లు జాతీయ కేంద్రము చెల్లించెను. సుమారు సగం ఖర్చు జాతీయ కేంద్రము చెల్లించినది. గతంలో ఈ మస్జిద్ కొరకు రెండు ఎకరాల స్థలంను కొనుగోలు చేయడమైనది. ఆ తరువాత మరొక ఎకరము స్థలమును కొనుగోలు చేశారు. 2015లో ఆ స్థలంనకు ప్రక్కనే ఉన్నటు వంటి సుమారు 30 నుండి 40 గుంటల స్థలంను ఒక క్రైస్తవ వ్యక్తి జమాఅత్‌కు బహుకరించాడు.

ప్రతి అహ్మదీ ఈ మస్‌జిద్ నిర్మాణ ఉద్దేవమును పూర్తి చేయుగాక! ఈ ప్రాంతములో ఇస్లాం నిజమైన సందేశమును అందించుటలో ఈ మస్‌జిద్ కీలక పాత్ర పోషించుగాక!

**సయ్యదినా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 19 అక్టోబర్ 2018 ( 19 ఇఖా 1397 హి.షు) తేదీన బైతుల్ ఆఫియత్ అమేరికాలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

اِنَّمَا يَعْمُرُ مَسٰجِدَ اللّٰهِ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَ وَلَمْ يَخْشَ اِلَّا اللّٰهَ فَعَسٰٓى اُولٰٓئِكَ اَنْ يَّكُوْنُوْا مِنَ الْمُهْتَدِيْنَ (التوبة:18)

అనగా అల్లాహ్‌ను పరలోక దినమును విశ్వసించి, ప్రార్థనలు (నమాజ్) సలుపుచు, దానములు (జకాత్) చేయుచు, అల్లాహ్‌కు తప్ప ఎవరికి బయపడని వారే అల్లాహ్ మస్జిద్‌లలో చేరుటకు అర్హులు. వీరు తొందరలో మార్గదర్శనము పొందిన వారిలో పరిగణింపబడుదురు. (అత్తౌబహ్: 18)

ఈ నగరములో అల్లాహ్ తాలా మనకు మొదటి మస్జిద్‌ను నిర్మించుటకు అవకాశమును కల్పించెను. నేడు దాని ప్రారంభోత్సవము జరుగుచున్నది. అల్‌హందులిల్లాహ్. ప్రాపంచిక భవనములు లేదా ప్రాపంచిక లాభములు పొందుటకు నిర్మించబడిన భవనములను ప్రారంభించే సందర్భమున ఈ దేశీయులు ప్రాపంచిక, బాహ్య వినోద కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. మేము ఈ భవనముతో ఫలానా ఫలానా ప్రాపంచిక లాభములను పొందుతామని ప్రకటిస్తారు. కాని మనము మస్జిద్‌లను ప్రారంభించినప్పుడు , మనము మస్జిద్ నిర్మించినప్పుడు అల్లాహ్ తాలా ప్రీతిని పొందు ఉద్దేశముతో నిర్మిస్తాము. ఇందుకై మనము మన ఉద్దేశమును లక్ష్యమును కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటయే చేసుకోవలెను. అల్లాహ్ తాలా ఆదేశించిన విషయములను పాటించుట అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు అనివార్యము. వాటిలో మొదటిది, ప్రథమముది అల్లాహ్ తాలా ఆరాధనల హక్కును చెల్లించుట. వాటిని కూడ అల్లాహ్ తాలా తెల్పిన విధముగానే నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. నేను మీ ముందు పఠించి, దాని అర్థమును కూడ చదివి వినిపించిన ఈ సూక్తిలో అల్లాహ్ తాలా మస్జిద్ నిర్మించేవారికి ఏ లక్ష్యము ఉండవలెను, ఎవరు అల్లాహ్ తాలా మస్జిద్ నిర్మాణపు హక్కును చెల్లించెదరు అని వివరించినాడు. మస్జిద్‌లను ఆవాసయోగ్యముగా తీర్చిదిద్దాలని కలత చెందువారు, వాటిని పరిశుభ్రముగా ఉంచుటకు ప్రయత్నించువారు మరియు అల్లాహ్ తాలా ప్రళయదినముపై విశ్వాసం తీసుకొచ్చినవారే వాటిని హక్కును, లక్ష్యమును నెరవేర్చెదరు. చెప్పుకొనుటకు అందరు చెప్పుకుంటారు మేము అల్లాహ్ తాలా మరియు ప్రళయ దినమును విశ్వసించామని. కాని అల్లాహ్‌తాలా మాత్రం అందుకు ఆచరణాత్మక నిదర్శనంను చూపడం కూడ తప్పనిసరి అని తెలుపుతున్నాడు. ఇది ఎప్పుడు సాధ్యమనగా ప్రతి ఒక్కరు నమాజ్‌ను స్థిరముగా సలుపుటకు ప్రయత్నిస్తూ ఆచారణాత్మక ఉదాహరణను ప్రదర్శించవలెను.

నమాజ్‌ను స్థిరముగా సలుపుట అనగానేమి?. దాని ఆచారణ

ఎలా బహిర్గతమవుతుంది?. బహిర్గతమవడం ఎలా సాధ్యపడుతుంది?. దాని బహిర్గతము ముందు సాముహిక ప్రార్థనల ద్వారా కనిపిస్తుంది. రెండవది నమాజ్‌లలో అల్లాహ్‌తాలా పట్ల ఏకాగ్రతను కల్గి ఉండడం వలన సాధ్యమవుతుంది. ఈ విషయమే మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలలో మరియు విశ్లేషణలలో కనిపిస్తుంది. కావున సామూహికముగా నమాజ్‌లు సల్పు అలవాటు గలవారు, తమ ఏకాగ్రతను కేవలం అల్లాహ్‌వైపు కేంద్రీకరించువారు, దుఆలు, పశ్చత్తాపము మరియు శ్రద్ధతో నమాజ్‌లు సల్పుటకు ప్రయత్నించువారే నమాజ్‌లను వాస్తవముగా స్థిరముగా సలుపు వారగుదురు. ఏకాగ్రతకు భంగం కల్గినప్పుడు మరల అల్లాహ్‌పై ఏకాగ్రతను కల్పించుకొనుటకు ప్రయత్నించవలెను. కావున మనలో ప్రతి ఒక్కరు మనము ఏ స్థాయిలో నమాజ్‌ను స్థిరముగా సల్పుచు ఈ ప్రామాణికమును పూర్తి చేయుచున్నామని పరిశీలించుకోవలెను. ఈ ప్రాపంచిక కార్యకలపాల వలన ముందుగా మనలో అధికులు సామూహిక నమాజ్‌లపై ఆసక్తి చూపడం లేదు. ఒకవేళ మస్జిద్‌కు వచ్చినప్పటికి ఫరజ్ నమాజ్‌లు సల్పునప్పుడు గాని సున్నత్‌లు సలుపునప్పుడు గాని నమాజ్‌ల హక్కును చెల్లించునట్లుగా సలుపడం లేదు. ఒకవేళ అలాంటి స్థితిలోనే మనము ఉన్నచో వీరే మస్జిద్ నిర్మించువారని, వీరే వాటి హక్కులను చెల్లించువారని అల్లాహ్ తాలా తెలుపబడిన వారిలో మనము ఉన్నామా? లేమా? అని మన పరిస్థితిని మనమే అర్థం చేసుకోవచ్చును.

మరల ఇట్లనెను. జకాత్ (విధి దానములు) చెల్లించవలెను. ధర్మము కొరకు కూడ ధన త్యాగము చేయు వారున్నారు. అల్లాహ్ ప్రాణుల అభ్యున్నతి కొరకు, వారి హక్కులను చెల్లించుటకు కూడ ధన త్యాగము చేయువారున్నారు. మరల అల్లాహ్ తాలా ఇట్లనెను. అలాంటి వారికి కేవలం అల్లాహ్ పట్ల భయభ్రాంతులు తప్ప మరేవరి భయభ్రాంతులు వారికి ఉండవు. అలాంటి వారు ఏదేని మన పొరపాటు వలన అల్లాహ్ తాలా మనపట్ల కోపమును ప్రదర్శించకూడదని, అల్లాహ్ తాలా ప్రీతి నుండి మనము దూరం కాకూడదని వారు ఆందోళన చెందుతుంటారు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక స్వచ్ఛమైన ముసల్మానుడికి అల్లాహ్ తాలా ఆదేశించిన ఆదేశములకు అనుగుణముగానే వారి నడవడిక ఉండును, ఆ ఆదేశములను కూడ ఎల్లప్పుడు వారు తమముందు ఉంచుకొందురు. కావున ఒక విశ్వాసిపై, ఒక ముసల్మానుడిపై ఉన్న ఇట్టి బాధ్యతను సామాన్యమైన బాధ్యతగా భావించకూడదు. ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అయినా తరువాత ఇక్కడికి వచ్చేవారిపై, ఈ మస్జిద్‌తో అనుసంధానం చేసుకొనువారిపై గతంలో కన్న ఎక్కువ బాధ్యత మోపబడుతుంది. మీరు అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చవలెను, ఆపై అల్లాహ్ ప్రాణుల హక్కులను కూడ నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. అప్పుడే మీరు అల్లాహ్ తాలా దృష్టిలో మార్గదర్శకము పొందువారిగా లెక్కింపబడుదురు. అప్పుడే మీరు అల్లాహ్ తాలా ప్రేమను పొందువారి గా లెక్కింపబడుదురు. ఈ సూక్తి కన్న ముందు సూక్తిలో అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. అన్యారాధులకు మస్జిద్ నిర్మించు హక్కుగాని, మస్జిద్‌లను ఆవాసయోగ్యముగా తీర్చుదిద్దు హక్కుగాని ఏమాత్రం లేదు. వారి హృదయాలు దైవేతరులతో నిండి ఉన్నవి. కావున ఎవరి హృదయాలు దైవేతరులతో నిండియుండునో వారు ఎన్నడు కూడ అల్లాహ్ హక్కులను చెల్లించలేరు, అతని ప్రాణుల హక్కులను కూడ చెల్లించలేరు.

అన్యారాధన కూడ వివిధ రకాలలో గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో ఇట్లనిరి. అన్యారాధన కూడ అనేక రకాలలో గలదు. వాటిలో ఒకటి పెద్ద అన్యారాధన. అనగా మానవున్ని లేదా విగ్రహాన్ని, నిశ్చల స్థితిలో గల వస్తువులను లేదా శక్తులను, లేదా ఊహాజనిత దేవుళ్ళను, దేవతలను దేవుడిగా భావించడం. మరల వారిట్లనిరి. నేడు ప్రపంచములో ఇలాంటి అన్యారాధన కొనసాగుచున్నప్పటికి ఈ వివేక, విజ్ఞానభరిత సమాజం ఇలాంటి అన్యారాధనను ద్వేషిస్తున్నారు. ఒక విధముగా ఇది అన్యారాధనే అయినప్పటికి విద్యావంతులు, మేధావులు ఇలాంటి విగ్రహాలు, బొమ్మలు మానవునికి సహాయమును చేకూర్చుతాయనే విషయాన్ని స్వీకరించలేక పోవుచున్నారు. మరల ఇట్లనిరి కాని మరొక అన్యారాధన గలదు, అది రహస్యముగా విషం వలే ప్రభావమును చూపును. అట్టి అన్యారాధన కూడ నేటి కాలంలో విశృతముగా వ్యాపించియున్నది. అదేమనగా మానవునికి దేవునిపై నమ్మకం, విశ్వాసం ఏమాత్రం లేకుండా పోవడం. (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 79-80, ఎడిషన్ 1985) మరల వారు ఈ విషయమును విడమర్చుతూ ఇట్లు తెల్పిరి. వారికి పరికరాలపై, సాధనాలపై దేవునిపై ఉన్నంత విశ్వాసం నమ్మకం గలదు. తమ ఉద్యోగాలు, తమ వ్యాపారాలు, తమ ప్రాపంచిక కార్యకలాపాల వైపు చాలా ఎక్కువ ఆసక్తి గలదు. అందుకే వారికి నమాజ్‌ల వైపుగాని, మస్జిద్‌లను ఆవాసయోగ్యముగా తీర్చిదిద్దు విషయంలోగాని ఏమాత్రం శ్రద్ధ కలుగడం లేదు.

కావున మనము ఈ దుఆ చేస్తుండాలి. ఓ అల్లాహ్! మమ్ములను సంపూర్ణ విశ్వాసులుగా తీర్చుదిద్దుము అని అల్లాహ్‌ను భక్తి శ్రద్ధలతో వేడుకోవలెను. ఎందుకనగా విశ్వాసిగా మారడం కూడ అల్లాహ్ అనుగ్రహముపైనే ఆధారపడి యున్నది. అందుకోసమే అతనిని వేడుకోవడం వలనే ఈ స్థాయి లభించును.

అంతేగాని ఫ్లాడెల్ఫియాలో మేము ఒక అందమైన మస్జిద్‌ను నిర్మించినామని ఆనందించకూడదు. దాని హక్కును చెల్లించుటకు ప్రయత్నిస్తూ అల్లాహ్ సన్నిధిలో సాష్టాంగపడినచో అప్పుడు ఈ వార్తను వినువారు అల్లాహ్ ప్రీతి కొరకు వీరు మస్జిద్‌ను నిర్మించినారు మరియు దాని హక్కును నెరవేర్చుటకు అన్నివిధాలుగా ప్రయత్నిస్తున్నారు అని చెప్పుకొందురు. అప్పుడే మార్గదర్శకము పొందినవారిలో మరియు అల్లాహ్ ప్రీతిని పొందువారిలో, అల్లాహ్ సంతోషమును పొందువారిలో చేర్చబడుదుము. కావున ఈ ఆలోచనలను మనలో ప్రతి ఒక్కరు తమలో కల్గించుటకు ప్రయత్నించవలెను. ఈ ఆలోచనలు మనలో కల్గినప్పుడు, ఇందుకై మనము కృషి చేసినప్పుడు ఈ మస్జిద్ శుభముల నుండి దాని అనుగ్రహములను నుండి ఈ ప్రపంచములోనే ప్రయోజనం పొందు వారమగుదుము. అంతేగాకా మన సంతానం, మన వారసులు ధర్మముతో ముడిబడి ఉంటారు. పైగా మనము అల్లాహ్ తాలా సందేశమును ఈ ప్రాంతవాసులకు, ఈ నగర వాసులకు అందించిన వారమగుదుము. ఏకేశ్వరోపాసానమును స్థిరపర్చిన వారమగుదుము. ఆపై హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును ప్రపంచములో ఎగరేసిన వారమగుదుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ నిర్మాణముల ఉద్దేశమును గూర్చి ఇలా తెల్పిరి. ఏ ప్రాంతములో ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను, వాస్తవమైన సందేశమును చేర్చాలని భావించెదరో ఆయాప్రాంతములో ఒక మస్జిద్‌ను నిర్మించగలరు. వారిట్లనిరి: “నేటి కాలంలో మన జమాఅత్‌కు మస్జిద్‌ల ఆవశ్యకత చాలా ఉన్నది. ఇవి దైవగృహాలు. ఏ గ్రామములోనైన, ఏ పట్టణములోనైన మన జమాఅత్ మస్జిద్ నిర్మించబడినచో ఆయా గ్రామము లేదా పట్టణము అభివృద్ధికై పునాధి పడినట్లు భావించవలెను. అంతేగాకా ఏదేని గ్రామములో గాని లేదా ఏదేని పట్టణములోగాని ముసల్మానుల సంఖ్య తక్కువగా ఉన్నచో లేదా ముసల్మానులే లేకున్నచో ఆయా ప్రాంతాలలో ఇస్లాంను అభివృద్ధి చేయాలనుకున్నచో అక్కడ ఒక మస్జిద్‌ను నిర్మించవలెను. ఫలితముగా

అల్లాహ్‌తాలాయే స్వయముగా ముసల్మానులను ప్రోగుచేయును. ..... అందుకు నిబంధన ఏమిటనగా, మస్జిద్ నిర్మిణం చేస్తున్నప్పుడు సంకల్పం స్వచ్ఛముగా ఉండవలెను. " అనగా మస్జిద్‌ను ఒక స్వచ్ఛమైన సంకల్పముతో నిర్మించవలెను, కాని పేరు ప్రఖ్యాతల కోసం కాకూడదు. " కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకే నిర్మించవలెను. " అనగా మస్జిద్ నిర్మాణం ఎప్పుడైనను అల్లాహ్ కోసమే నిర్మించవలెను. " ఎలాంటి మనోవాంచలు గాని, ఏదేని చెడు ఉద్దేశముతోగాని నిర్మించకూడదు. అప్పుడే అల్లాహ్ తాలా శుభములను కల్పించును. " ( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 119 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

కావున ఈ విషయమును మనం ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవలెను. మనం మస్జిద్‌లను నిర్మించినప్పుడు, అందుకు ఆర్ధిక సహాయము చేసినప్పుడు అందులో ఎలాంటి ప్రదర్శనతత్వం ఉండకూడదు. పైగా మస్జిద్ నిర్మించినచో మనము ప్రార్ధన హక్కులను చెల్లించుటకు అనూకూలముగా ఉండుననే స్వచ్ఛమైన సంకల్పముండవలెను. అప్పుడే మన రాబోవు తరాల వారుకూడ సురక్షితముగా ఉండగలరు. ధర్మముతో అనుసంధానమై ఉందురు. కావున ఇక్కడ ఉన్నవారికి ఈ మస్జిద్ మరియు ఇక్కడి ప్రజల విషయంలో ఒక పెద్ద బాధ్యత గలదు. అదే మనగా ఈ పట్టణములో ఈ మస్జిద్‌నే ఇస్లాం ప్రచార కేంద్రముగా తీర్చిదిద్దవలెను.

ఈ నగరములో ముసల్మానుల 47 మస్జిద్‌లు లేదా నమాజ్ సెంటర్లు ఉన్నట్లు చెప్పుకుంటారు. కాని మస్జిద్ పేరుతో నిర్మించబడిన నిర్మాణంలో ఈ మస్జిదే ప్రథమముది. కావున ఇలాంటి సందర్భములో ఈ పట్టణములో ముసల్మానుల మస్జిద్ యొక్క వాస్తవ రూపం ఈ విధముగా ఉంటుంది అని ఈ నగర వాసులకు చూపడం కోసం ఈ మస్జిద్‌ను నిర్మించలేదు. ఇస్లాం యొక్క వాస్తవికత, ఇస్లాం యొక్క శాంతిపూరిత సందేశమును వ్యాపింపజేయుటకు ఈ మస్జిద్ మూలం కావలెను. దుఆలు, ప్రార్థనలతోనే మనం ఇస్లాం యొక్క స్వచ్ఛమైన సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయువారము మనమే. ఇక్కడ గతంలో కన్న అధికముగా మనము మన ఆచారణల ద్వారా ఈ సందేశమును వ్యాపింపజేయవలెను. ఈ ప్రాంతములో స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వ్యాపింపజేస్తూ అహ్మదీయులను కూడ పెంచుకోవాలి. కాని ఈ మస్జిద్‌కు సమీపంలో కేవలం ఒకటి, రెండు అహ్మదీయుల గృహాలు తప్ప ఇతరులవన్ని దూరముగానే ఉన్నాయని నాకు తెలుపడం జరిగింది. అమీర్‌గారితో ఈ విషయంలో సంభాషించడం జరిగింది. వారు మరోక విషయంను కూడ తెలుపడం జరిగింది. ఈ మస్జిద్‌కు చాలా విశాలమైన భూమి గలదు. ఇందులో నిర్మాణాలు చేసుకోవడం కోసం అనుమతి కూడ గలదు. ఒకవేళ ఇక్కడ వెంచర్లను వేసి అహ్మదీయులకు గృహాలు నిర్మించుకొనుటకు అనుమతి నిచ్చినచో మస్జిద్ చుట్టు ప్రక్కల అనేక మంది అహ్మదీయుల గృహాలు ఉండును. నా దృష్టిలో ఇదొక మంచి ఆలోచన. ఈ విషయంపై చర్చించినచో ప్రయోజనం చేకూరును. ఒకవేళ ఈ ఆలోచన ఆచరణయోగ్యమైనచో ఇక్కడ అహ్మదీయులు గృహాలు నిర్మించుకొనుటకు తగిన ప్రణాళికను రూపొందించాలి. మస్జిద్‌ను ఆవాసయోగ్యముగా తీర్చిదిద్దవలెనను, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను వ్యాపింపజేయవలెనను సంకల్పముతో ఇక్కడికి వచ్చినచో మరియు అలా మస్జిద్ ఆవాసయోగ్యమైనప్పుడు అల్లాహ్ తాలా కూడ శుభములను అందించును. ఈ ఆలోచన అహ్మదీయుల సంఖ్యను పెంచుటకు కూడ దోహదపడును. ఇన్షా అల్లాహ్.

మన చరిత్ర మనకు ఈ సంఘటనను గూర్తు చేయుచున్నది. క్రీ॥శ॥ 1920వ సం॥లో హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ గారు ముభల్లిఘ్ (ప్రచారకులు) గా అమెరికాకు వచ్చినప్పుడు ఇక్కడి ఫ్లాడెల్ఫియా ఓడరేవులో అడుగిడిరి. కాని ఆ కాలంలో వారిని ఈ దేశములో ప్రవేశించుటకు అనుమతించక ఒక గృహములో బంధించిరి. అక్కడ మరి కొందరు ఖైదీలుండిరి. వారి ప్రచారం వలన రెండునెలలో 15 మంది ఖైదీలు ఇస్లాంను స్వీకరించిరి. (తారీఖే అహ్మదియ్యా సంపుటి 4, పుట 250) ప్రచారముతో పాటు వారు ఆచరణాత్మక ఆదర్శమును కూడ చూపించిరి. వారిలో ధర్మబద్ధత యుండెను. వారు దుఆలు కూడ చేసేవారు. ప్రచారం చేయుటకొరకు ఈ అంశాలు కూడ తప్పక అలవర్చుకోవాలి. వారు ఇక్కడ నివాసం ఉన్న రోజులలో ఐదు నుండి ఆరువేల మంది వరకు ఇస్లాంను స్వీకరించినట్లు కూడ చెప్పుకోవడం జరిగింది. ఆ సమయంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అనుహ్ ఇట్లనిరి. ఒకవేళ ఈ విధముగా బైఅత్‌ల పరంపర కొనసాగినచో కొన్ని దశాబ్దాలలోనే ఈ పరంపర లక్షలలోకి చేరుకొనును. (తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 19, పుట 477) కాని ఆ లక్ష్యమునకు చేరుకోలేక పోయాము. కొన్ని ఆటంకములు ఎదురైనాయి, పరిస్థితులు అనుకూలించలేదు, కొంత మేరకు మన నుండి కూడ నిర్లక్ష్యము వహించడం జరిగింది. కావున నేడు మనకు మరల అవకాశము గలదు. కావున పూర్తి శక్తి సామార్ధ్యములతో పట్టుదలతో ప్రయత్నించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలోనే ఈ ప్రాంతములో అహ్మదియ్యా సందేశం చేరినది. ఈ విషయమును హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం తమ రచన అయినా బరాహీనే అహ్మదియ్యాలో పొందుపర్చిరి. కావున ఆ రచనలో వారు ఇట్లు తెల్పిరి. " ఆ విధముగానే ఆయా దేశాలలో ఈ జమాఅత్ సత్యతను గుర్తించినవారు కూడ గలరు. తమ అనుకూలతను బట్టి వారు ఈ విషయాన్ని వ్యక్తపర్చుతున్నారు." మేము ఈ బోధనలకు ముగ్ధులైనామని ఎంతగానో ప్రశంశించడం జరిగింది. " ఈ క్రమములోనే డాక్టర్ బేకర్, వీరి పూర్తి పేరు ఏ జార్జ్ బేకర్ సంఖ్య 404, సేన్‌కోయి హిన్నా ఎవాన్యూ ఫ్లాడెల్ఫియా అమెరికా గారు గలరు. వీరు రియూయు ఆఫ్ రిలీజెన్జ్ లో నా పేరు మరియు నన్ను గూర్చి చేయబడిన ప్రస్తావనను చదివి తన లేఖలో ఈ విధముగా వ్రాసిరి." వ్యాసం వ్రాసిన వారికి బేకర్ గారు ఈ విధముగా లేఖ వ్రాసిరి. " మీ ఇమాం గారి ఆలోచనలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వారు ఇస్లాంను పూర్తిగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవేశపెట్టిన విధానములో ప్రవేశపెట్టారు. " (బరాహీనే అహ్మదియ్యా భాగం 5, రూహానీ ఖజాయిన్ సంపుటి 21 పుట 106)

మరల హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ గారు తమ నివేధికలో ఈ విధముగా పేర్కొనిరి. ఈ భవదీయుడికి కొంత కాలమే అమెరికాలో ఉండే అవకాశము లభించినది. క్రైస్తవుల ఈర్ష్యపూరిత చర్యలు, కష్టములు, ఆటంకములు అన్ని ఎదురైనను చివరికి సఫలీకృతుడినైనాను. అల్ హందులిల్లాహ్ అలా జాలిక్. మరల వారిట్లు వ్రాసిరి. ఆ కాలంలో 29 మంది నవయువకులు మరియు నాయకులు ఈ భవదీయుడి ప్రచారం వలన ఇస్లాం ధర్మంలో చేరినారు. వారి అసలు పేర్లు ఆ తరువాత ఇస్లాంను స్వీకరించిన తరువాత వారికి చేసిన నామకరణాలను మీ ముందు ప్రస్తావించెదను. ఆ తరువాత వారు వివరణ ఇచ్చినారు. మరల ఇట్లు వ్రాసిరి. వీరిలో మొదటి మరియు రెండవ స్థానంలో ఉన్నటువంటి వ్యక్తులు డాక్టర్ జార్జ్ బేకర్ మరియు మిష్టర్ అహ్మద్ ఎండ్‌రెసెన్ చాలా కాలం వరకు ఈ భవదీయుడితో ఉత్తర ప్రత్యుత్తరాల పరంపరను కొనసాగించిరి. వీరు చాలా క్రితమే ఇస్లాంను స్వీకరించిరి. స్వచ్ఛమైన ముస్లిములుగా జీవనం సాగించుచుండిరి. అందుకే వీరి పేర్లు ఈ పట్టికలో అందరి కన్న ముందుగా పొందుపర్చాలని నేను భావించాను. ( అల్‌ఫజల్ 22 జులక్మ 1920) సంపుటి 8, పుట 1, సంచిక 4) మరల నేను తెల్పినట్లుగా ఇతరుల పేర్లను పేర్కొనడం జరిగింది. డాక్టర్ బెకర్ గారు ఫ్లాడెల్ఫియాలో

గుర్తించడం జరిగిందని నాకు తెలుపడం జరిగింది. వారు 1918లో మృతి చెందినారు. వారిని ఈ ప్రాంతములోనే సమాధి చేసినారు. కావున నేటి కాలంలో అనగా నేటి నుండి సుమారు 100 సంవత్సరాల క్రితం ఇక్కడికి అహ్మదియ్యత్ చేరుకున్నది. ఏది ఏమైనప్పటికి నేను మీకు తెల్పినట్లుగా అల్లాహ్ తఆలా ఈ నగరములో ఒక అందమైన మస్‌జిద్ నిర్మించుటకు అనుగ్రహించెను. దీని ద్వారా ఇస్లాం అందమైన బోధన, సందేశము నలు వైపుల వ్యాపించుటకు ఒక నూతనోత్తేజంతో జమాఅత్, ముబల్లిఘ్ మంచి కార్యక్రమాలు రూపొందించవలెను. ప్రజలు ఈ ప్రాంతమునకు వచ్చి ఇక్కడ నివాసమేర్పచు కునేందుకు ప్రయత్నించేలా ఈ ప్రాంతము శాంతి, అందములో ఎదగవలెను. జనాభా ప్రకారము అమెరికాలో ఇది 6వ పెద్ద నగరము. ఈ నగరము, దీని చుట్టు ప్రక్కల ప్రాంతములలో ఇస్లాం సరియైన సందేశము అందినచో వీరిలో నుండే నిజమైన ఆరాధకులు, మస్‌జిద్‌ను జనావాసాలుగా మార్చే, అల్లాహ్ తఆలా భీతిగలవారు, మార్గదర్శనము పొందినవారు పుట్టుదురు.

కావున మనము నిర్మించు ప్రతి మస్‌జిద్ మనకు ఒక పెద్ద చాలెంజ్‌ను విసురును. మన స్థితులను కూడ సరిదిద్దుకోవలెను. అల్లాహ్ తఆలాతో సంబంధములో కూడ, ఆచరణాత్మక ఆదర్శములో కూడ మన స్థితులను మెరుగు పరచుకోవలెను. ప్రచార మార్గములను కూడ విశాలం చేయవలెను. మనము మస్‌జిద్ నిర్మించుకున్నామని మాత్రమే ఆనందపడి కూర్చోకూడదు. ఈ కాలములో మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడిని విశ్వసించాము. వారే ఇస్లాంను మరల దాని పూర్వ స్థాయికి తీసుకవచ్చేవారు. ఒక నూతన జీవన శైలిని నేర్పించేవారు. ఇస్లాంను గూర్చి ప్రపంచ ప్రజల హృదయాలలో స్థిరపడిన చెడు ఆలోచనలను అవి ముస్లిమేతరుల కల్పితాల వలన ఏర్పడినవైనను లేదా ముస్లిం ఉలమాల అజ్ఞానం వలన ఏర్పడినను వాటిని దూరం చేయవలసిన వారు కూడ వారే. నేడు ఆ బాధ్యత మనపై మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించువారిపై గలదు. కావున ఈ విషయమును దృష్టియందుంచుకొని తమ ప్రయత్నములు, సర్వ శక్తులనుపయోగించి అల్లాహ్ తఆలా ఆమోదము పొందే విధముగా తమ స్థితుల, ఆరాధనలను ఉన్నత ప్రమాణాల వరకు చేర్చుట ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్మినవారి కర్తవ్యము. వీటి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు పదే పదే సూచించారు.

ఈ మస్జిద్ నిర్మాణంలో చేయబడిన ఖర్చు నాకు తెల్పిన ప్రకారం 8.1 మిలియన్ డాలర్లు. ఇందులో 1/3 స్థానికి జమాఅత్ సమకూర్చింది. మరికొంత జాతియ్య స్థాయి జమాఅత్ సభ్యుల ద్వారా సమకూర్చుడం జరిగింది. పూర్తి వివరణ నేను తరువాత మీకు తెలిపెదను. కాని 8.1 మిలియన్ డాలర్లు ఖర్చు చేసి నిర్మించిన ఈ మస్జిద్ లక్ష్యము మనము క్రమం తప్పకుండా నమాజ్‌లు సామూహికముగా సల్పినప్పుడే నెరవేరును. ప్రస్తుతం అహ్మదీయులు ఈ మస్జిద్ నుండి దూరములో నివాసముంటున్నారు. కావున ఈ పట్టణంలో నివసించే అహ్మదీయులు ప్రతి రోజు 5 పర్యాయములు ఈ మస్జిద్‌ను ఆవాసయోగ్యముగా తీర్చిదిద్దుటకు మరియు తమ నివాసములను మస్జిద్‌కు సమీపంలో ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించవలెను. ఇందుకై కృషి చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. " మస్‌జిదుల నిజమైన అందము భవనములతో కాక స్వచ్ఛతతో నమాజ్ చదివే ఆరాధకులతో ముడిపడివున్నది. అలా కానిచో అట్టి మస్జిద్‌లన్ని నిర్మానుషంగా మారును." ఆకాలంలో నిర్మానుషంగా ఉండేవి. నేడు కూడ ఆవాసయోగ్యమైన మస్జిద్‌లలో తప్పుడు ఆలోచనలు గల ముస్లిం ఉలమాల వలన వారి తప్పుడు పిలుపుల వలన వాటిని శాంతిస్థావరముగా తీర్చిదిద్దుటకు బదులు విద్వేషాలకు నిలయముగా మార్చివేశారు. ఇంకా ఇట్లనిరి. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మస్జిద్ చిన్నగా ఉండేది. ఖర్జూరపు ఆకులతో కప్పు వేయబడింది. వర్షాకాలంలో పై నుండి నీరు మస్జిద్‌లోకి జాలువారేది. " అలాంటి స్థితిలో అక్కడేమైన కార్యరూపం దాల్చినదా?. మరల ఇట్లనిరి. " మస్జిద్ అందము ఆరాధకులతో ఉండును. అంతేగాకా ధర్మబద్ధతతో మస్‌జిదులు నిర్మించవలెననే ఆదేశము కూడ గలదు. ( మల్ఫూజాత్ సంపుటి 8, పుట 170, ఎడిషన్ 1985 ప్రచురణ ఇంగ్లాండ్) కనుక సదుద్దేశముతో నమాజ్ చదివినప్పుడు, ధర్మబద్ధతను పాటించుచు మస్‌జిదులను జనావాసాలుగా మార్చినప్పుడు ప్రార్థనలు కూడ ఆమోదించబడును. ముస్లిమేతరులలో ఇస్లాం నిజమైన సందేశమందును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. మేలు కలిగించు విషయము నేర్చుకోవాలనే ఉద్దేశముతో మా మస్‌జిదులో ప్రవేశించువాడు అల్లాహ్ తఆలా మార్గములో ప్రవేశించువాడు జిహాద్ చేసినవానితో సమానమగును. ( ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట 322, ఉల్లేఖనం అబిహురైరా హదీస్ 8587 అలీముల్ కుతుబ్ 1998). ఇది ఒక స్వచ్ఛమైన ముస్లిం లక్ష్యము. ఇస్లాం జిహాద్‌ను ప్రేరేపిస్తుందని నేడు ఇస్లాంను అపవాదుకు గురి చేయుచున్నారు. కొందరు ముసల్మానుల నడవడిక కూడ ఈ అపవాదకు కారణం. కాని ఒక స్వచ్ఛమైన విశ్వాసి సత్కార్యములను నేర్చుకొనును. సత్కర్మలను ఆచరించును. సత్కార్యములను వ్యాపింపజేసినచో అది జిహాద్‌కు సమానం. ఇలాంటి జిహాద్‌ను కొనసాగించడం నేడు అహ్మదీయులమైన మన ప్రథమ బాధ్యత. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను పదే పదే సత్కార్యములను ఆచరించుట వైపు శ్రద్ధ కల్పించెను. ధార్మికతను అనుసరించుటవైపు శ్రద్ధ కల్పించెను. కావున ఒక సందర్భమున వారు (అ) ఇట్లనిరి.

" ఈ ఉపదేశమును శ్రద్ధతో ఆలకించుము. ఒక వ్యక్తి ఈ పరంపరలో చేరి నాతో అనుబంధమును , శిష్యరికంను ఏర్పర్చుకొను ఆకాంక్షను కలిగినచో దాని ఉద్దేశం వారు సత్కార్యములను ఆచరిస్తూ, సన్మార్గములో నడుస్తూ, ధార్మికత యొక్క ఉన్నత స్థాయిని చేరుకోవడమని అర్థం. ఎలాంటి అలజడులు, అల్లరులు, దుష్కార్యములు మొదలైనవాటికి అలవాటు పడకూడదు. వారు ఐదు పర్యాయముల నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పువారు కావలెను. ఎవరిని కూడ తమనోటి వాక్యములతో బాధించరాదు. ఎలాంటి చెడు పనులకు బానిస కాకూడదు. ఎలాంటి కలహాలు, దౌర్జన్యము, కుట్రలు కుతంత్రాలు వారి హృదయములో చోటు చేసుకోకూడదు. మొత్తానికి అన్ని రకాల పాపముల నుండి, నేరాల నుండి అసభ్యపనుల నుండి సంస్కారహీనతల నుండి ..... అన్ని మనోవాంచనల నుండి అసమంజస కార్యక్రమాల నుండి పూర్తిగా దూరముంటూ, దేవుని కొరకు స్వచ్ఛమైన హీదయులై, సాంఘీకపరముగా, విధేయతత్వంగల దాసుడిగా మారవలెను. వారిలో ఎలాంటి అనుమానములు ఉండకూడదు. ..... మానవజాతి పట్ల సానుభూతి కనబర్చడం వారి లక్ష్యము కావలెను. దైవభీతి వారిలో ఉండవలెను. తమ నాలుకలను, తమ చేతులను, తమ హృదయాలను అన్ని రకాల చెడు ఆలోచనల నుండి చెడు విధానాల నుండి మోసపూరిత మార్గాల నుండి దూరం ఉంచుకోవలెను. ఐదు పర్యాయముల నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పుము. దౌర్జన్యం అసూయ ఈర్ష్య లోపకారి తనం, లంచం, ఇతరుల హక్కులను హరించివేయడం అనవసరపు సమర్థతల నుండి దూరముండవలెను. చెడు స్నేహములు చేయకూడదు. "

(మజ్మూఅ ఇష్తి హారాత్ సంపుటి 3, పుట 46-47 ఎడిషన్ 1985).

ప్రత్యేకించి నవ యువకులు ఈ విషయంలో ప్రత్యేక జాగ్రతలు తీసుకోవలెను. నేడు చెడు స్నేహానికి అనేక రకాల మాధ్యామాలు కూడ అందుబాటులో ఉన్నాయి. సామాజిక మాధ్యమాలు, అంతర్జాలములలో తప్పుడు విషయాలు గలవు. ఇవన్నియు చెడు స్నేహానికి దారి తీయును. కావున వీటి నుండి దూరముండుటకు అన్ని విధాలుగా ప్రయత్నించవలెను.

నేడు ఈ ప్రాంతములో పాకిస్తాన్ నుండి అనేకులు అనుమతి తీసుకొని ఇక్కడికి వచ్చి జీవనం సాగిస్తున్నారు. అలాంటి వారు మరియు కొంత కాలం వరకు జీవనం సాగించుటకు వచ్చినవారు అందరు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపవలెను. అహ్మదీయుల దృష్టిలో కేవలం ఈ ప్రపంచ సంతోషములు, కోరికలే కాకుండా పరలోకపు వ్యాకులత ఉండవలెను. అక్కడి బహుమానములు, ప్రయోజనములు శాశ్వతమైనవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా కూడ మానవుని కర్మల దినచర్య సిద్ధముగా ఉంచును. కనుక మానవుడు కూడ తమ కర్మల ఒక దినచర్యను స్వయముగా ఏర్పాటు చేసుకోవలెను." ఈ రోజు నేను ఎన్ని మంచి పనులు చేశాను, ఎన్ని చెడు పనులు చేశాను అని స్వయముగా తనను తాను పరీక్షించుకోవాలి. ఏ ఏ సత్కార్యములను ఆచరించాను, ఏఏ సత్కార్యములను ఆచరించవలెనని చూసుకోవాలి. " ఈ అంశాలను పరిక్షించుకోవాలి." కేవలం దినచర్య పుస్తకమును స్దిదం చేసుకోవడం కాదు. దానిని ప్రతిరోజు సమీక్షించుకోవాలి అప్పుడే మానవుడు సత్కార్యముల వైపు మొగ్గు చూపును. దైవం దృష్టిలో కూడ మార్గదర్శనం పొందిన వాడిగా లెక్కించబడును. " పుణ్యాకార్యములలో ఏ స్థాయి వరకు చేరినామని చూసుకోవాలి. మానవుని నిన్న నేడు సమానం కాకూడదు. పుణ్యములో అభివృద్ధి చేయు విషయములో ఏ మానవుని నిన్న మరియు నేడు సమానముండునో అతడు నష్టములో పడెను. అల్లాహ్ తఆలాను నమ్మువాడై, సంపూర్ణ విశ్వాసము కలిగివున్న మానవుడు ఎన్నటికి వృధా చేయబడడు." ( మల్ఫూజాత్ సంపుటి 10, పుట 137-138 ఎడిషన్ 1985 ప్రచురణ ఇంగ్లాండ్) కనుక ఇది చాలా ఆలోచించదగ్గ సమయము. అల్లాహ్ తఆలా మనలను ఆశీర్వదించినప్పుడు అతనికి మనము కృతజ్ఞతలు తెలుపుట మన కర్తవ్యము. తమ ప్రాపంచిక వ్యాపారముల వలన అల్లాహ్ తఆలా హక్కును, తమ ప్రార్థనలను మరచిపోయారో లేదా అటువైపు తగిన విధంగా శ్రద్ధ లేని వారు తమ బైఅత్ ప్రతిజ్ఞ ఏమిటి, మన కర్మలు ఏమిటని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ప్రపంచములో లీనమగుట అభివృద్ధి కాదు, వినాశమని ఇక్కడికి క్రొత్తగా వచ్చినవారు గర్తుంచుకోగలరు. ప్రాపంచికముపై ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చువారు కావలెను. మస్జిదుల హక్కులు చెల్లించువారు కావలెను. అల్లాహ్ తఆలా ప్రార్థన హక్కు చెల్లించువారు కావలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

" సాధారణ ప్రజలు ప్రాపంచిక జీవితము గడిపినట్లే మనము జీవితం గడుపుట ఈ జమాఅత్ ఉద్ధేశము కాదని గుర్తుంచుకోగలరు. దురదృష్టం కొద్ది నేడు ముసల్మానులు ఇలాంటి జీవనంనే జీవిస్తున్నారు. మీరు ముసల్మానులా? అని ప్రశ్నించినచో అల్ హందులిల్లాహ్ మేము ముసల్మానులమే అని సమాధానమిచ్చెదరు. కాని నమాజ్‌లు సలుపరు, పుణ్యక్షేత్రాలను గౌరవించరు. కావున మీరు కర్మలు చూపక కేవలం తమ మాటలతో అంగీకరించాలని నేను ఆశించడం లేదు. ఇది దీన స్థితి. దీనిని అల్లాహ్ తఆలా ఇష్టపడడు. ప్రపంచ ఈ స్థితియే కోరినందున అల్లాహ్ తఆలా నన్ను సంస్కరణకై పంపెను. కావున నేడు ఎవరైనా నాతో అనుబంధమును పెంచుకొని తమను తాము సంస్కరించుకోకుండా, తమ శక్తి యుక్తులను పెంచుకోకుండా, కేవలం నోటి మాటల ద్వారా అంగీకరించుటనే చాలని భావించినచో అతడు ఒక విధముగా నా అవతరణ ఆవశ్యకత ఏ మాత్రం లేదని సాక్ష్యమిచ్చినట్లే..."


ఆచరణ శక్తులను అభివృద్ధి చేసుకోవడమనగా అల్లాహ్ తాలా హక్కులను ఆరాధానల హక్కులను మరియు అతని ప్రాణుల హక్కులను చెల్లించడం, ప్రపంచానికి ఇస్లాం సందేశమును అందించడమేనని ఇంతకు ముందే తెలుపడం జరిగింది. " ఒకవేళ ఎవరైనా తన ఆచరణల ద్వారా నా అవతరణ నిరార్ధకంబుయేనని నిరూపించదలచుకున్నచో మరి మీరు నాతో అనుబంధమును ఏర్పుర్చుకోవడంలో అర్ధమేమిటి?. నాతో అనుబంధమును ఏర్పర్చుకోదలచినచో నా లక్ష్యములను, నా ఉద్దేశములను పూర్తి చేయుటకు ప్రయత్నించుము. అవి ఏమనగా, అల్లాహ్ సన్నిధిలో మీ స్వచ్ఛతను, వినయమును విధేయతను చూపించుము. నవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్లలం మరియు అనుచరుల వర్గం ఆచరించి చూపిన విధముగా ఆచరించి చూపుము. పవిత్ర ఖుర్‌ఆన్ సరైన ఆకాంక్షను గ్రహించుము. అందుకు అనుగుణముగా నడుచుకొనుము. నోటి ద్వారా అంగీకరించి ఆచరణలో ఎలాంటి మార్పును, ఉత్సాహంను కనబర్చనిచో అది దేవుని సన్నిధిలో చాలని భావించకుము. అల్లాహ్ తఆలా స్థాపించదలచిన జమాఅత్ కర్మల రహితమైనచో నిలువదని గుర్తుంచుకోగలరు. ఇదెంత గొప్ప జమాఅత్ అనగా దీనికి సన్నాహాలు ఆదమ్ కాలము నుండి మొదలైనవి. ఈ ఆహ్వానము గురించి వార్తనందించని ప్రవక్త లేడు. కనుక దీనిని గౌరవించండి. సత్యవంతుల పక్షము మీరేనని తమ కర్మలతో నిరూపించండి."

( మల్ఫూజాత్ సంపుటి 3, పుట 370-371 ఎడిషన్ 1985 ప్రచురణ ఇంగ్లాండ్)

ఇదేదో సులభమైన పని కాదు. అతి చింతనతో ఇటువైపు దృష్టి సారించవలసిన అవసరమున్నది. ప్రపంచము లేదా ప్రపంచ సంపద మనకు లేదా మన పిల్లల జీవితమునకు రక్షణ కాదని సదా గుర్తుంచుకోవలెను. ఇహపరలోకములో అల్లాహ్ తఆలా శుభములు, అనుగ్రహములను పొందుటకు అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొనుటయే మన మనుగడకు రక్షణ. అతని ఆదేశములను పాటించుటయే జీవితమునకు రక్షణ. దీని ప్రకారము జీవితము గడుపుటకు అల్లాహ్ తఆలా ప్రతి ఒక్కరిని అనుగ్రహించుగాక!

మస్‌జిద్ గురించి కొన్ని వివరములు కూడ నేను ప్రస్తావింతును. కావున ఈ మస్జిద్‌ను గూర్చి కొన్ని విషయాలను నేను మీ ముందు ఇప్పుడు ప్రస్తావించెదను. ఈ మస్‌జిద్ స్థలము 2007 సం॥లో కొనుగోలు



చేయబడెను. ఆరు సంవత్సరాల తరువాత అనగా 2013 సం॥లో ఇందులో పనులు మొదలైనవి. ఆ తరువాత కొన్ని ఆటంకములు ఎదురైనవి. మొత్తానికి ఈ సం॥ ఇప్పుడీ మస్జిద్ పూర్తయినది. 8.1 మిలియన్ డాలర్లు ఖర్చు అయినవి. ఇందులో స్థానిక జమాఅత్ 2 మిలియన్ల 4 లక్షల 35 వేల కంటే ఎక్కువ డాలర్లు చెల్లించగా ఒక మిలియన్ 2 లక్షల 43వేల కంటే ఎక్కువ అమెరికాలోని ఇతర జమాఅత్‌లు చెల్లించినవి. 4 మిలియన్ల 4 లక్షల 78 వేల కంటే ఎక్కువ డాలర్లు జాతీయ కేంద్రము చెల్లించెను. సుమారు సగం ఖర్చు జాతీయ కేంద్రము చెల్లించినది. గతంలో ఈ మస్జిద్ కొరకు రెండు ఎకరాల స్థలంను కొనుగోలు చేయడమైనది. ఆ తరువాత మరొక ఎకరము స్థలమును కొనుగోలు చేశారు. 2015లో ఆ స్థలంనకు ప్రక్కనే ఉన్నటు వంటి సుమారు 30 నుండి 40 గుంటల స్థలంను ఒక క్రైస్తవ వ్యక్తి జమాఅత్‌కు బహుకరించాడు. అతను ఏ ప్రాపంచిక లాభమును దృష్టియందు ఉంచుకొని ఇచ్చినాడో తెలియదు కాని జమాఅత్‌కు అతడు తన స్థలంను అప్పగించినాడు. ఈ విధముగా ఈ స్థలం మొత్తం 4 ఎకరాలలో వున్నది. కావున నేను ముందుగా తెల్పినట్లు ఈ ప్రాంతములో ప్లాట్లను ఏర్పాటు చేసి గృహాలను నిర్మించుకోవచ్చును. ఈ మస్జిద్ 21వేల 4 వందల స్కేర్ ఫిట్లలో నిర్మించబడింది. మూడంతస్థుల భవనము. భూభాగపు నిర్మాణంలో ఒక కమర్షియల్ వంట గది గలదు. మధ్య భాగంలో అనగా మొదటి అంతస్థులో ముఖల్లిఫ్ గారి కోసం ఒక అపార్ట్‌మెంట్‌ను నిర్మించడం జరిగింది. పై అంతస్థులో ఒక గ్రంధాలయము, కార్యాలయాలు, మస్జిద్ రెండు అంతస్థులలో నిర్మించబడెను. 5 వేల చదరపు అడుగలలో పురుషులకు, స్త్రీలకు ఒక పెద్ద హాలు గలదు. ఈ హాలును కూడ రెండు భాగాలుగా చేయడమైనది. వీటిలో 350 మంది పురుషులు, 350 మంది స్త్రీలు ఒకే సారి నమాజ్ సలుపవచ్చును. ఈ భవనములో పురుషులకు స్త్రీలకు వేరు వేరు మరుగుదోడ్లు, స్నానపు గదులను నిర్మించడం జరిగింది. 6వేల స్కేర్ ఫీట్‌తో కూడిన ఒక పెద్ద ప్రాగంణము గలదు. ఇందులో 700ల మంది ఒకే సారి కూర్చోవచ్చును. ఆటలు కూడ ఆడుకోవచ్చును. జమాఅత్ కార్యాలయములు కూడ గలవు. 46 వాహనాలకు శాశ్వత పార్కింగ్ స్థలమును కూడ ఏర్పాటు చేయడమైనది. 46 వాహనాలే కాకుండా ఎక్కువ సంఖ్యలో కూడ పార్కింగ్ చేయవచ్చును.

ప్రతి అహ్మదీ ఈ మస్జిద్ నిర్మాణ ఉద్దేశమును పూర్తి చేయుగాక! ఈ ప్రాంతములో ఇస్లాం నిజమైన సందేశమును అందించుటలో ఈ మస్జిద్ కీలక పాత్ర పోషించుగాక!

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

(గత సంచిక తరువాయి భాగం)

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇట్లు ఉల్లేఖించిరి. ఒక సారి ఒక వ్యక్తి హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హును దూషించెను. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు మౌనముగా యుండిరి. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడే యుండిరి. వారు ఆశ్చర్యపడుచు హాస్యించుచుండిరి. ఆ వ్యక్తి ఎక్కువ దూషించడం మొదలు పెట్టినప్పుడు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు సమాధానమిచ్చిరి. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అసంతృప్తితో అక్కడి నుండి వెళ్లిపోయిరి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు కూడ వారి వెనుకనే వచ్చి, హుజూర్‌తో ఇట్లనిరి. అతడు నన్ను దూషించుచుండగా మీరక్కడే యుండిరి. నేను దూషనలకు సమాధానమిచ్చినప్పుడు మీరు అసంతృప్తితో వెళ్లిపోయిరి. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

كَانَ مَعَكَ مَلَكٌ يَرُدُّ عَلَيْهِ فَلَمَّا رَدَدْتَ عَلَيْهِ وَقَعَ الشَّيْطَانُ

*(మిష్కాత్ కితాబుల్ ఆదాబ్ బాబుర్రిఫ్‌ఖ్)* అనగా ఓ అబూబకర్! దూషించువాని ఎదుట నీవు మౌనము పాటించినంత వరకు దేవదూత అతనికి సమాధానమిచ్చుచుండెను. కాని నీవు సమాధానమివ్వడం మొదలు పెట్టగానే షైతాన్ వచ్చెను. అందుకే నేను కూడ అక్కడి నుండి వచ్చేసితిని.

గౌ॥ శ్రో॥ పైన ప్రస్తావించిన సంఘటనలో నేటి యుగం ముస్లిముల కొరకు గొప్ప గుణపాఠము గలదు. సయ్యద్నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి పట్ల కించపరిచేవారికి దేవదూతలు సమాధానమిత్తురని వారికి నమ్మకముండవలెను. అల్లాహ్ తఆలా వాగ్దానము وَاللّٰهُ يَعْصِمُكَ مِنَ النَّاسِ (అల్‌మాయిదహ్:68) అనగా ప్రజల దాడుల నుండి అల్లాహ్ తఆలా వారిని రక్షించును. కాని బుద్ధిహీనులైన ముస్లిములు అసమంజస పద్ధతిలో అవమానితులకు సమాధానమివ్వడం మొదలు పెట్టినప్పుడు షైతాన్ చోరబడును. ఇస్లాంను అపనిందకు గురి చేయుటకు ప్రయత్నింతురు. అందుకే సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇటువంటి అవివేక ముస్లిములకు నచ్చచెప్పచు ఇట్లు ఉపదేశించిరి.

"ఇటువంటి చర్యలకు పాల్పడేవారికి నచ్చజెప్పమనే ఈ పద్ధతులను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు నేర్పించిరి. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సౌందర్యములను ప్రస్తావించుము. ప్రపంచానికి తెలియని అందమైన, ప్రకాశవంతమైన కోణములను ప్రపంచము ముందు ప్రస్తావించుము. ఓ అల్లాహ్! వీరిని ఈ చర్యల నుండి దూరముంచుము లేదా స్వయముగా వారిని శిక్షించుమని ప్రార్థన చేయవలెను. శిక్షించే దైవ పద్ధతులు యున్నవి. ఎవరిని ఏ పద్ధతిలో శిక్షించాలో అతడు మంచిగా ఎరుగును."

*(ఖుత్బా జుమా 10 ఫిబ్రవరి 2006).*

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించుటకు అనుగ్రహించుట అల్లాహ్ తఆలా మనపై చేసిన గొప్ప ఉపకారము. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మా మహ్దీ అని గుర్తు చేసినటు వంటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని విశ్వసించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం. మహ్దీ మాహూద్ అలైహిస్సలాంను మా వారని ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ప్రేమానురాగము, సాన్నిహిత్యమునకు ఇదొక గొప్ప స్థాయి.

తమను విశ్వసించువారికి బైఅత్ హక్కు చెల్లించాలని, నిజమైన విశ్వాసిగా మారాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మార్గదర్శనము చేసిరి. ఈ విషయమును మనము జాగ్రత్తగా గుర్తుంచుకోవలెను. మన ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇదే సరియైన మార్గము. దీని ద్వారనే మనము సరియైన ధర్మ అవగాహన పొందవచ్చును. దీనిని అనుసరించి మనము అల్లాహ్ తఆలా సామీప్యమును పొందు మార్గమును అన్వేషించవచ్చును. దీని ద్వారనే మనము పవిత్ర ఖుర్‌ఆన్ రహస్య విజ్ఞానముల వరకు చేరవచ్చును. దీని ద్వారనే మనము ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, అంతస్థును గుర్తించవచ్చును.

అల్లాహ్ తఆలా రాజీ అగు నిజమైన నిష్టాపరతను పొందుటకు అల్లాహ్ తఆలా పదే పదే సూచించెను. يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్‌తో భయపడుము. ఇంకా ఇట్లనెను. اِنَّ اللّٰهَ مَعَ الَّذِيۡنَ اتَّقَوْا وَّالَّذِيۡنَ هُمۡ مُّحۡسِنُوۡنَ (అన్నహల్ : 129) అనగా అల్లాహ్ తఆలా సహాయ సహకారము ధర్మబద్ధులకు లభించును.

కొన్ని చెడులు మానవునికి తెలియకుండానే అతని జీవితంపై ప్రభావాన్ని చూపుతుంటాయి. చివరికి వాటి వలనే అతడు ఒక సమయంలో అల్లాహ్ నిర్బంధములోకి వచ్చును. ఈ విషయాన్ని తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. కొన్ని పెద్ద పెద్ద పాపములుండును. ఉదా॥ అసత్యమాడుట, వ్యభిచారము చేయుట, అవినీతికి పాల్పడుట, అసత్య సాక్ష్యమిచ్చుట, హక్కులను హరించుట అన్యారాధన చేయుట మొదలగునవి. కాని కొన్ని చిన్న చిన్న పాపములుంటును. తెలియకుండానే మానవుడు వాటికి పాల్పడుచుండును. యవ్వనము నుండి వృద్ధాప్యమునకు చేరును. కాని పాపమునకు పాల్పడుచున్నాడని అతనికి తెలియనే తెలియదు.

తమ పంట పొలాలను, తోటలను సరిగా చూసుకొననిచో " వారి పంటలు తప్పకుండా నాశనమగును. ఎవరైతే చక్కగా వ్యవసాయం చేయుదురో వారి పంటలే చక్కగా ఉండును. కావున ఒక విధమైన బీజమును నేడు మీరు కూడ విత్తినారు. ఎవరి అదృష్టములో ఏమి ఉన్నదో అల్లాహ్ తాలాయే ఎరుగును. కాని ఆ విత్తనమును కాపాడుటకు ప్రయత్నించువారే అదృష్టవంతులు.

చెడు రెండు రకాలు. ఒకటి దేవునికి సాటిని కల్పించడం, అతని వైభవాన్ని గుర్తించకపోవడం. అతనిని ఆరాధించుటలో, అతనిని అనుసరించుటలో అలసత్వం చూపడం. రెండవది అతని దాసులపై కనికరం చూపకపోవడం. వారి హక్కులను నెరవేర్చకపోవడం. ఈ రెండు రకాల చెడులను నీవు అలవర్చుకోనకుము. దేవుని పట్ల విధేయత చూపుటలో నిమగ్నమవుము. అతనితో చేసిన బైఅత్‌పై స్థిరముగా ఉండుము. దేవుని దాసులకు ఇబ్బందులు కలిగించకుము. పవిత్ర ఖుర్‌ఆన్‌ను భక్తి శ్రద్ధలతో పఠించుము. దానికి అనుగుణముగా ఆచరించుము. అన్ని రకాల హేళనల నుండి, అనవసరపు విషయాల నుండి, అన్యారాధన ల నుండి పూర్తిగా దూరముండుము. ఐదు పర్యాయములు నమాజ్‌ను సల్పుము. బైఅత్ హక్కు చెల్లించుచు తమలో పవిత్ర మార్పులు కల్పించుకొనువారమగుదుము గాక! ప్రపంచములో నివసించుచు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చువారమగుదుము గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన శుభ వాగ్దానములకు వారసులగదుము గాక!

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 26 అక్టోబర్ 2018 ( 26 ఇఖా 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించుటకు అనుగ్రహించుట అల్లాహ్ తఆలా మనపై చేసిన గొప్ప ఉపకారము. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మా మహ్దీ అని గుర్తు చేసినటు వంటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని విశ్వసించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం. మహ్దీ మాహూద్ అలైహిస్సలాంను మా వారని ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ప్రేమానురాగము, సాన్నిహిత్యమునకు ఇదొక గొప్ప స్థాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనలలో ఇస్లాం అన్ని ధర్మాల కన్న ఉత్తమమైనదని నిరూపించడమే కాకుండా ఇస్లాం ధర్మముపై ఆరోపణలు చేయువారి ఆరోపణలను వారిపైకే సంధించి, నేడు స్వచ్ఛమైన ధర్మము మరియు దైవసాన్నిహిత్యమును అందించు ధర్మము, పాపముల నుండి మానవునికి విముక్తి కల్గించు ధర్మము నేడు ప్రపంచములో ఏదైన ధర్మమున్నచో అది కేవలం ఇస్లాం ధర్మమునని వారు నిరూపించిరి. తమవారి శిక్షణ కొరకు కూడ వారు ఎన్నో రచనలు, ఉపన్యాసములు, ఉపోద్ఘాతమును సమావేశములను ఏర్పాటు చేసి బోధించిరి. అవన్నియు మనకు అడుగడున మార్గదర్శకముగా మరియు మార్గసూచికగా ఉపయోగపడును.

తమను విశ్వసించువారికి బైఅత్ హక్కు చెల్లించాలని, నిజమైన విశ్వాసిగా మారాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మార్గదర్శనము చేసిరి. ఈ విషయమును మనము జాగ్రత్తగా గుర్తుంచుకోవలెను. మన ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇదే సరియైన మార్గము. దీని ద్వారనే మనము సరియైన ధర్మ అవగాహన పొందవచ్చును. దీనిని అనుసరించి మనము అల్లాహ్ తఆలా సామీప్యమును పొందు మార్గమును అన్వేషించవచ్చును. దీని ద్వారనే మనము పవిత్ర ఖుర్‌ఆన్ రహస్య విజ్ఞానముల వరకు చేరవచ్చును. దీని ద్వారనే మనము ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, అంతస్థును గుర్తించవచ్చును. దీని ద్వారనే మనము మన విశ్వాస స్థితిగతులను చక్కదిద్దుకోవచ్చును. దీని ద్వారనే మనము మన కర్మల స్థితులను మెరుగుపరచుకోవచ్చును. ఈ నిధి వున్నను మనము దీనితో లబ్ది పొందకపోయినచో అతి దురదృష్టమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాఖ్యములలో గల శక్తి, పవిత్ర ప్రభావము మరెవరి వాఖ్యములలో యుండలేదు. ఎందుకనగా ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో ఇస్లాం పున ప్రచారము కొరకు, అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుటకు ఈ కాలములో అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరినామని ప్రచారం చేసుకొను మనము వారి వాఖ్యములను చదువుట, వాటిని పాటించుటకు ప్రయత్నించుట మన కర్తవ్యము. మన నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన స్థాయి మేరకు మనలో మార్పు తెచ్చుకొనుటకు కూడ ప్రయత్నించవలెను.

నేను వారి కొన్ని ఉపదేశములను మీముందు చదువి వినిపించెదను. ఇవి మన జీవిత ప్రణాళిక. ఒక ప్రత్యేక ఉద్దేవముతో వారు ఈ ఉపదేశములను మన ముందు ప్రస్తావించిరి. ఒక అహ్మది యొక్క ప్రామాణికము ఎలా ఉండాలి?. ఎలాంటి ప్రామాణికము ఉండాలి. నేటి అభివృద్ది చెందుతున్న

రోజులలో ఈ విషయాలు ఎంతో ప్రాముఖ్యతను కల్గి ఉన్నాయి . వాస్తవానికి మనలోని కొందరి ఆలోచనలు కూడ ప్రపంచమువైపు అధికముగా మ్రొగ్గుచూపుతునన్నాయి. ధార్మికతకు అంతగా ప్రాముఖ్యతనివ్వడం లేదు. సిద్ధాంత పరంగా మనము మనలను అహ్మదియ్యా ముస్లింలమని తెల్పుకుంటాము. కాని ఆచరణలో మాత్రం మనం చాలా వెనుకబడి ఉన్నాము. ఈ ఉపదేశముల వెలుగులో మనలో ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలన చేసుకోవాలి. మనము ఎక్కడా ఉన్నాము?, వాస్తవానికి ఎక్కడ ఉండాలి?.

నిష్టాపరత ఏమిటి. నిష్టాపరత ప్రమాణమేమిటి. పుణ్యమేమిటి. పుణ్య ప్రమాణమేమిటి. మా బాధ్యతలేమిటని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశముల ఆధారముగా ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

అల్లాహ్ తఆలా రాజీ అగు నిజమైన నిష్టాపరతను పొందుటకు అల్లాహ్ తఆలా పదే పదే సూచించెను. يَآيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్‌తో భయపడుము. ఇంకా ఇట్లనెను. اِنَّ اللّٰهَ مَعَ الَّذِيْنَ اتَّقَوْا وَّالَّذِيْنَ هُمْ مُّحْسِنُوْنَ (అన్నహల్ :129) అనగా అల్లాహ్ తఆలా సహాయ సహాకారము ధర్మబద్ధులకు లభించును.

మరల ఇట్లనిరి: “దుష్టత్వము నుండి దూరముండుటను ధర్మబద్ధత (నిష్టాపరత) అందురు. దుష్టత్వము నుండి దూరముండుటయే గాక పుణ్యము చేయువారిని ముహ్‌సినూన్ అందురు. ఇంకా ఇట్లనెను. لِلَّذِيْنَ اَحْسَنُوا الْحُسْنٰى (యూనూస్: 27) వారు పుణ్యములను ఎంతో చక్కగా చేస్తారు.”

వారింకా ఇట్లనిరి. “నాకీ దైవవాణి పదే పదే అందినది. اِنَّ اللّٰهَ مَعَ الَّذِيْنَ اتَّقَوْا وَّالَّذِيْنَ هُمْ مُّحْسِنُوْنَ (అన్నహల్ :129) ఎన్ని సార్లు అయినదనగా నేను లెక్కించలేను. సుమారు రెండు వేల సార్లు అయినదని కావచ్చును. మేము జమాఅత్‌లో చేరినామని మాత్రమే సంతోషపడి కూర్చోకూడదని జమాఅత్ సభ్యులు తెలుసుకొనుటయే దీని ఉద్దేశము. స్వచ్ఛమైన ధర్మబద్ధతను పాటించుచు పుణ్యము చేసినప్పుడే అల్లాహ్ తఆలా సహాయ సహకారమందును.”

మరల ఇట్లనిరి: “ మానవుడు కేవలం ఈ విషయాలకే సంతోషపడడం ఇదొక ప్రాధాన్యత అనబడదు. ఉదా॥ అతడు వ్యభిచారం చేయడు, ఎవరిని హత్య చేయలేదు. దొంగతనం చేయలేదు. చెడు పనులను విడనాడడం ఇదేమైనా ప్రత్యేకత అనబడునా?. ఇది ఏ మాత్రం ప్రత్యేకత అనబడదు. చెడు పనుల నుండి దూరముండుట గొప్ప తనం కాదు. ఒకవేళ అతడు తెలుసుకున్నచో అనగా దొంగతనం చేసినచో చట్ట పరంగా శిక్షించబడునని, కేవలం చెడుల నుండి దూరముండటయే అల్లాహ్ దృష్టిలో ఇస్లాం ధర్మము అనబడదు. చెడును పూర్తిగా వీడి పుణ్యకార్యములు చేయనంతవరకు ఈ ఆధ్యాత్మిక జీవనంతో జీవించలేడు. పుణ్యములు అహారపదార్థముల వంటివి. ఒక వ్యక్తి అన్నపానియాలు లేకుండా ఎలా జీవించలేడో అదు విధముగా పుణ్యకార్యములను అలవర్చుకోనంత వరకు ఎలాంటి ప్రయోజనం లేదు. ” చెడులను వీడుము, పుణ్యకార్యములను తలపెట్టుము అప్పుడే ఆధ్యాత్మిక జీవితం లభించును.

కొన్ని చెడులు మానవునికి తెలియకుండానే అతని జీవితంపై ప్రభావాన్ని చూపుతుంటాయి. చివరికి వాటి వలనే అతడు ఒక సమయంలో అల్లాహ్ నిర్బంధములోకి వచ్చును. ఈ విషయాన్ని తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. కొన్ని పెద్ద పెద్ద పాపములుండును. ఉదా॥ అసత్యమాడుట, వ్యభిచారము చేయుట, అవినీతికి పాల్పడుట, అసత్య సాక్ష్యమిచ్చుట, హక్కులను హరించుట అన్యారాధన చేయుట మొదలగునవి. కాని కొన్ని చిన్న చిన్న పాపములుంటును. తెలియకుండానే మానవుడు వాటికి పాల్పడుచుండును. యవ్వనము నుండి వృద్ధాప్యమునకు చేరును. కాని పాపమునకు పాల్పడుచున్నాడని అతనికి తెలియనే తెలియదు. ” వయస్సు గడుస్తూనే ఉంటుంది కాని అతనికి పాపములు చేయుచున్న విషయం తెలియనే తెలియదు. అవి చాలా చిన్నచిన్న పాపములు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటి గురించి ఇట్లు తెల్పిరి. ఉదా॥ నిందారోపణ చేయు అలవాటు. చాడీలు చెప్పడం. చిన్న చిన్న విషయాలకే బాధపడడం. పనికి మాలిన విషయాలను చర్చించుకోవడం. ఫలానా వ్యక్తి ఇలా అన్నాడు, ఫలానా వ్యక్తి అలా అన్నాడు. వారిట్లనిరి. “ అలాంటి వారు ఇలాంటి విషయాలను అతి సాధారణమైన, చిన్న విషయముగా భావిస్తారు. కాని పవిత్ర ఖుర్ఆన్ దీనిని చాలా పెద్ద విషయమని నిర్ణయించెను. ఇట్లనెను. اَيُحِبُّ اَحَدُكُمْ اَنْ يَّاْكُلَ لَحْمَ اَخِيْهِ مَيْتًا ( అల్ హుజ్‌రాత్: 13) అనగా తన సోదరున్ని కించపరిచే విధంగా మాట్లాడే వ్యక్తితో అల్లాహ్ తఆలా అసంతృప్తి చెందును. మృతుడైన మీ సోదరుని మాంసమును తినుటకు మీరు ఇష్టపడుదురా అని అల్లాహ్ తఆలా హెచ్చరించెను. ఇలాంటి చర్యలకు నష్టపరిహారం కూడ వేయబడును. ” అనగా కేవలం ఇవి మాటలే కావు. ఇలాంటి మాటల వలన ఇతరులకు నష్టము వాటిల్లును. ఆరోపణలు, అభ్యంతరాలు మొదలవుతాయి. ఒకరు మరొకరి గురించి అపోహలను పెంచుకొంటారు. చాడీలు చెప్పుకుంటారు. ఫలితముగా మానవుడు ఇతరులకు నష్టము కల్గించు చర్యలకు పాల్పడుతాడు.

వారిట్లనిరి. “ఒక సోదరుడు మూర్ఖుడు, అవివేకి అని ఋజువయ్యే విధంగా వాఖ్యానించు విషయములన్నియు దుష్ట కార్యములే. ఇదే విధంగా లోభితనము గలదు, కోపము గలదు, ఇవన్నియు దుష్ట పనులే. పిసినారి తనము, ఆగ్రహానికి లోనగుట వన్ని పాప కార్యములే. మానవుడు దీని నుండి దూరముండుటయే అల్లాహ్ తఆలా ఈ ఆదేశమునకు పాటించు మొదటి దశ. కనులు లేదా చెవులు, చేతులు లేదా కాళ్ళకు సంబంధించిన అన్ని రకాల పాపముల నుండి దూరముండవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **వలా తఖుఫ్ మా లైస లక బిహీ ఇల్‌మున్ ఇన్న సమ్‌అ, వల్ బసర వల్ ఫువాద కుల్లు ఉలాయికా కాన అన్‌హు మస్ఊలా** (బనీ ఇస్రాయిల్: 37) ఏ విషయంను గూర్చి నీకు సరైన అవగాహన లేదో దానిని అనుసరించకుము. ఎందుకనగా కన్నులు, చెవులు, హృదయము, ప్రతి ఒక్క అవయవము ప్రశ్నించబడును. వారిట్లనిరి. అనేక పాపములు కేవలం అపోహతోనే జరుగుతాయి. ఒకరి గురించి ఏదో ఒక విషయము విని వెంటనే నిజమని నమ్ముతారు. ఇది ఎంతో చెడు అలవాటు. పూర్తి అవగాహన నమ్మకము లేని విషయమును విశ్వసించకూడదు. ఏ విషయమును గూర్చి పూర్తి అవగాహన లేకుండునో అట్టి విషయమునకు మనస్సులో ఏ మాత్రం చోటు ఇవ్వకూడదు. అపోహలను దూరం చేయుటకు ఇదొక మంచి విధానం. ఎప్పటి వరకైతే ప్రత్యక్షముగా చూడరో, సరైన నిర్ణయం తీసుకోలేరో అప్పటి వరకు మనస్సులో అట్టి విషయానికి చోటు ఇవ్వకూడదు, పేదాలపైకి దానిని తీసుకరాకూడదు. ఇది ఎంతటి వివేకవంతమైన, ఆమోధయోగ్యమైన విషయం. ఎంతో మంది కేవలం మాటల ద్వారనే పట్టుబడుతారు. ”కావున అపోహ దూరమైనచో మన సమాజములోని పీడనము, వివాదములు, కలహాలు సగం సమసిపోవును. ఐక్యత ఏర్పడి, సంఘటితమగుదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. “ నేటి ప్రపంచములో కూడ అనేకులు కేవలం వారి నోటి మాటల ద్వారనే పట్టుబడుతుంటారు. అలాంటి వారు చాలా అవమానంను, నష్టమును ఎదుర్కొవలసి వస్తుంది. ” ఏదో ఒక మాట అంటూ ఉంటారు, పట్టుబడుతారు. ఆ విషయం నిజం కాదని తేలినప్పుడు అవమానంను ఎదుర్కొంటారు. సత్యం నిరూపించబడును. అందుకే అపోహలకు పాల్పడకూడదు. ఇతరుల గురించి మంచిగా ఆలోచించుము. ఏదేని విషయము విన్నచో పరిశోధించుము. మానవుడు బలహీనుడు. కొన్ని ఆలోచనలు మనసులో కలిగిన తర్వాత మానవుడు వాటికి కార్యరూపం దాల్చనిచో అల్లాహ్ తఆలా క్షమించును. అల్లాహ్ తాలా ఆలోచనలు కల్గినందుకు పట్టుకోడు. వాటిని కార్య రూపం దాల్చినప్పుడు నిర్బందిస్తాడు. అల్లాహ్ తాలా ఏ విధముగా మానవున్ని బంధిస్తాడు అనే విషయమును తెల్పుచూ వారిట్లనిరి. “మనసులో సంభవించే ప్రమాదకర విషయములు, చిన్న చిన్న ఆలోచనల పట్ల ఎలాంటి జవాబుదారి తనము లేదు. ఉదా॥ ఫలానా ధనము నాకు లభించినచో బాగుండునని ఒకరి మనసులో ఆలోచన రావచ్చును. ఇదొక రకమైన దురాశ. కాని మనసులో ఆలచోన కలిగి వెళ్ళిపోయినంత మాత్రాన ఎలాంటి శిక్షపడదు. కాని ఇటువంటి ఆలోచన చేసి, దానిని మనసులో పెట్టుకొని ఏదో ఒక రకంగా ప్రయత్నించి దానిని పొందాలని సంకల్పించినప్పుడు అల్లాహ్ తఆలా శిక్షించును.” చెడు మార్గాల ద్వారా ధనమును సంపాధించడం, ఒకవేళ నేను ఇంత పన్ను చెల్లించాలి కాని నేను ఈ కొద్ది మొత్తంను చెల్లించినచో నాకు ఇంత మొత్తం మిగులును వంటి ఆలోచనలు వచ్చినచో అవి పాపములు గావు. అల్లాహ్ తాలా అందుకు పట్టుకొనడు. కాని ఆ ఆలోచనలకు కార్యరూపం దాల్చి, పన్నులను ఎగవేసి ప్రభుత్వానికి నష్టమును చేకూర్చి, నిజము చెప్పకుండా తమ చందాలలో తమ ఆధాయమును తక్కువ వ్రాయించినచో అల్లాహ్ తాలా పట్టుకొనును. ఇలాంటి వారి ఉదాహరణలు అనేకముగా గలవు. అలా చేసిన వారి ఆధాయము తరువాత కాలంలో క్రమక్రమముగా తగ్గిపోవడంను కూడ చూశాము. అతడు తెల్పిన ఆధాయమే చివరికి మిగులుతుంది. అల్లాహ్ తాలా మార్గంలో త్యాగం

చేయుటలో, ప్రభుత్వపు హక్కును నెరవేర్చుటలో జాగ్రత తీసుకోవాలి. మరల ఇట్లనిరి: “ ఇలాంటివి శిక్షించుటకు అర్హత కల్పించును. మొత్తానికి మనస్సు నిర్ణయించుకున్న తరువాత అందుకోసం సమస్యాత్మక, మోసపూరిత పనులకు తెర లేపును. ” ప్రపంచీకులలో ప్రపంచంపై గల వ్యామోహం వలన వ్యాపారస్తులు, ఇతరులు ఏదో సాధించుటకై మనస్సులో ఆలోచనల రాగానే చెడు తలపెట్టు కార్యక్రమాలు ప్రారంభించెదరు. అందుకు ప్రణాళికలు రూపొందించెదరు, వాటిపై ఆచరించుటకు ప్రయత్నించెదరు. మరల ఇట్లనిరి: “ ఇలాంటి తప్పులు శిక్షింపజేయును. ఇలాంటి పాపములను చాలా తక్కువ శ్రద్ధతో పరిశీలిస్తుంటారు. ఇవే మానవుని వినాశనానికి కారణమవుతుంటాయి. పెద్ద పెద్ద పాపముల నుండి, బయటకు కనిపించు పాపములను గూర్చి అధికులు దూరముగా ఉంటారు. ” వారు (అ) ఇట్లు తెల్పిరి. ఎన్నడు రక్తపాతమునకు పాల్పడని. ఎవరిని హత్య చేయని, ఇంటికి గండి కొట్టని, దొంగతనము చేయని, దోపిడీకి పాల్పడని లేదా ఇటువంటి పెద్ద పాపములు చేయని వారు చాలా మంది వుండవచ్చును. కాని ఒకరి గురించి నింద మోపని, అపోహకు గురికాని లేదా తమ సోదరున్ని అవమానించని, అతనికి బాధ కలిగించని లేదా అబద్ధమాడి తప్పు చేయని వారెందరున్నారనే ప్రశ్న ఉత్పమన్నమగును. ఎవరిని బాధించని, ఎవరి పట్ల నింద మోపని, అపోహకు గురి కాని, అబద్ధము చెప్పని, మనసులో చెడు అలోచనలు కలుగని వంటి ఈ విషయములను పాటించువారు చాలా తక్కువే వుండవచ్చునని నేను నిశ్చయముగా చెప్పగలను. అబద్ధములో కూడ రకాలు గలవు. అల్లాహ్ తాలా ముసల్మానులతో, ఒక విశ్వాసితో ఇలా తెలిపెను. తేలికపాటి అబద్ధమును కూడ ఆడకూడదు. మీ ప్రతి మాటలో నిజాయితి ఉండవలెను. మరల ఇట్లనిరి. మనస్సులో కలిగిన ఆలోచనలకు కార్యరూపం దాల్చకుండా ఉండవలెను. మనస్సులో ఉత్పన్న మగు ఆలోచనలకు స్థిరత్వం కల్పించకూడదు. ఇలాంటి వారు ఎందరు ఉన్నారు?. ఇలాంటి వారు చాలా తక్కువ ఉంటారని నేను ఖచ్చితముగా చెప్పగలను. వారు ఇలాంటి విషయాలనుండి దూరంగా ఉంటూ, ఇతరలను ఏ విధముగా బాధించనివారు, ఇతరులను గూర్చి ఆరోపణలు చేయనివారు, అపోహలు కల్పించుకొననివారు, అబద్దము ఆడనివారు, మనస్సులో చెడు ఆలోచనలు ఉత్పన్నం కాకుండా ఉన్నవారు ఇలాంటి వారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారు. దైవభీతిని కలిగి ఉంటారు. ఒకవేళ వారు ఈ పనులను చేయకున్నచో అది కేవలం వారిలో గల దైవభీతి వలనే. అలా కానిచో అబద్దము ఆడువారు మనకు అధిక సంఖ్యలో కనబడుతుంటారు. వారి సమావేశాలలో ఎల్లప్పుడు ఇతరులను గూర్చి చెడు ప్రస్తావన వస్తూనే ఉంటుంది. రకరకాలుగా తమ నిస్సహాయ, నిరుపేద సోదరులకు ఇబ్బందులు కల్గిస్తునే ఉంటారు. కావున మీరు కూడ మీ సమావేశాలను పరిశీలించుకోండి. ప్రతి ఒక్కరు పరిశీలించుకున్నచో ఇతరులను గూర్చి చులకనగా మాట్లాడుకోవడంను, హేళన చేయడంను, చిన్న చిన్న తప్పులను ఎత్తి చూపడం, దానిపై నవ్వుకోవడం, ఫలితముగా కోపతాపాలు రావడంను గ్రహిస్తారు. వీటన్నింటి నుండి తమను తాము రక్షించుకోవడం పుణ్యకార్యముల ప్రామాణికము. ఒక విశ్వాసిఈ ప్రామాణికమును కలిగి ఉంటాడని ఆశించవచ్చును.

వారింకా ఇట్లనిరి. “ధర్మబద్ధతను పాటించుట మానవుని మొదటి దశ. నేను ఇక్కడ చెడు పనుల పట్టికను ప్రస్తావించదలచలేదు. పవిత్ర ఖుర్ఆన్‌లో మొదటి నుండి చివరి వరకు మంచి మరియు చెడు పనులను గూర్చి వివరణ గలదు.” ఎలాంటి పనులు చేయాలి? ఎలాంటి పనులు చేయకూడదు అనే అంశాలు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవు. ఒక విశ్వాసి పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించాలి, అర్థం చేసుకోవాలి. “ కొన్ని వేల విభాగాలకు చెందిన ఆదేశాలు అందులో గలవు. భూమండలంపై అలజడులు సృష్టించుట అల్లాహ్‌కు ఏమాత్రం ఇష్టంలేదు. అల్లాహ్ తఆలా ప్రపంచములో ఐక్యతను వ్యాపింపదలచెను. కాని తన సోదరున్ని బాధకు గురి చేసి, దౌర్జన్యము, అవినీతికి పాల్పడిన వ్యక్తి ఐక్యతకు శత్రువు. ఇటువంటి దుష్ట ఆలోచనలు మనసు నుండి దూరము కానంత వరకు నిజమైన ఐక్యత ఎన్నటికి ఏర్పడదు. అందుకోసమే ఈ ప్రక్రియకు మొదటి ప్రాముఖ్యతనిచ్చెను. ” ఒక జమాఅత్ వలన కలుగు లాభమేమనగా ఐక్యత ఏర్పడును. సోదరభావం ఏర్పడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రావడానికి గల కారణం కూడ ముసల్మానులను ఒకే హస్తముపై ఏకం చేయడం. ఒకే సమాజంగా తీర్చిదిద్దడం.

మరల వారిట్లనిరి. ‘‘సామాన్యముగా మనకు కనిపించు విషయమేమనగా, అధికులు సమావేశాలలో కూర్చున్నప్పుడు మంచి విషయాలు విని వాటికి ప్రభావితులవుతుంటారు. మంచిని సేకరిస్తుంటారు. ” అనగా ఆ సమయంలో వారు (అ) ప్రసంగించుచుండిరి. ప్రజలు కూర్చొని ఆలకిస్తున్నారు. మంచి మాటలను వారు వింటూనే ఉంటారు. ప్రభావితులవుతుంటారు. ఈ విషయాన్ని అనేకులు నాకు లేఖల ద్వారా రాస్తూనే ఉంటారు. ‘‘ కాని ఈ సమావేశాల నుండి వెళ్ళినప్పుడు, తమ కుంటుంబీకులను, మిత్రులను కలుసుకున్నప్పుడు మొదటి ఆలోచనలే వారిలో వస్తుంటాయి. వారు ఆలకించిన ఈ విషయాలను ఒక్కసారిగా మర్చిపోతుంటారు. మళ్ళి మొదటి జీవన శైలినే అనుసరిస్తుంటారు. అలాంటి వాటి నుండి కాపాడుకోవలెను. ఏఏ సమావేశాలలో, ఏఏ మీటింగ్‌లలో ఇలాంటి ఆలోచనలు వచ్చునో వాటి నుండి పూర్తిగా దూరముగా ఉండవలెను. దానిక తోడుగా ఆయా కర్మలకు లభించు శిక్షను గూర్చి అవగాహన కూడ ఉండవలెను. ఎందుకనగా ఏదేని వస్తువు కావాలని కోరుకున్నచో దానిని గూర్చి పరిజ్ఞానం కూడ ఉండాలి. ” అనగా ఒక వ్యక్తి ఏదేని వస్తువును కోరుకున్నచో అది మంచిదా? కాదా? అనే విషయం అతనికి తెలిసి ఉండాలి. దాని మంచి తనం గూర్చి తెలిసి ఉండాలి, దాని చెడు తనం గూర్చి తెలసి ఉండాలి. అప్పుడే మానవుడు చెడును వీడి మంచిని అలవర్చుకొనుటకు అవకాశముండును.

మరల ఇట్లనిరి. “ ఏదేని వస్తువును గూర్చి పూర్తి అవగాహన లేనిది దానిని ఎలా సాధించగలరు. ఖుర్ఆన్ పదే పదే వివరణనిచ్చినది. కావున అధికంగా పవిత్ర ఖుర్ఆన్ పఠించుము. చెడు కార్యముల వివరములు వ్రాసుకొనుము. అనంతరం అల్లాహ్ తఆలా కృప, సహాయముతో ఆ దుష్టత్వముల నుండి దూరముండుము. ఇది ధర్మబద్ధతకు మొదటి దశ. మీరీ విధంగా ప్రయత్నించినప్పుడు దూరముండుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించును. మీలోని పాప కోరికలు అకస్మాత్తుగా తొలగి పోవుటకు మీకు కర్పూర పానీయము అందించబడును.” కర్పూర పానియమును గూర్చి విజ్ఞులు ఈ విధముగా తెలుచున్నారు. మనో భావాలను చల్లబర్చుటకై దీనిని ఉపయోగిస్తారు. ప్రజలు మందులలో కూడ దీనిని ఉపయోగిస్తారు. ఇక్కడ ఆధ్యాత్మిక అనారోగ్యమునకు స్వస్థత చేకూర్చుటకు కూడ వారు దీనినే ప్రస్తావించిరి. మీరు చెడులనుండి తమను తాము కాపాడుకున్నచో అదే మీకు కర్పూర పానియము అగును. ఫలితముగా మీ మనోవాంచలు , పాపపు ఆలోచనలు నెమ్మది నెమ్మదిగా చల్లబడును. చివరికి అంతమగును. “ ఆ తరువాత పుణ్యాకార్యములే ఆచరించదెరు. మానవుడు ధర్మబద్ధుడు కానంత వరకు అతనికి ఈ పానీయము అందించబడదు. అతని ప్రార్థనలు, దుఆలు ఆమోదించబడవు.” ప్రార్థనలు, దుఆలు ఆమోదించబడుటకు ప్రాథమిక నిబంధనేమిటనగా మానవుడు చెడులను పూర్తిగా విడనాడి సత్కార్యములను ఆచరించుటకు ప్రయత్నించవలెను. అప్పుడది ధార్మికత అనబడును. దుఆలను ఆమోదింపజేసుకోవడం కోసం ఈ నిబంధన తప్పనిసరి. “ అందుకే అల్లాహ్ తఆలా ఇట్లనెను. إِنَّمَا يَتَقَبَّلُ اللّٰهُ مِنَ الْمُتَّقِيْنَ ( అల్ మాఇదా: 28) అల్లాహ్ తఆలా నిష్ఠాపరుల ప్రార్థనలనే ఆమోదించును. నిష్ఠాపరుల నమాజ్, ఉపవాసములే ఆమోదించబడునను విషయము నిజమైనదే. ఈ ప్రార్థనలు ఆమోదించబడడం అనగానేమి?, దాని ఉద్దేశమేమిటి?. ” దీనిని తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. “ నమాజ్ ఆమోదము అనగా నమాజ్ చదివే వానిలో నమాజ్ ప్రభావములు, శుభములు ఏర్పడవలెను. ఆ శుభములు, ప్రభావములు ఏర్పడనంత రవకు కేవలం ఒంగుడు లేచుటయే అగును. ఇట్లనిరి. మస్జిద్‌లో ప్రార్థనలు సలుపుచూ అక్కడే ఇతరులను గూర్చి ఫిర్యాదులు చేయుచున్న అట్టి నమాజ్‌తో ఎం ప్రయోజనం చేకూరును. అల్లాహ్ తాలా మా నమాజ్‌లను, దుఆలను స్వీకరించాడాని మాకు ఎలా తెలుస్తుందని ప్రజలు ప్రశ్నిస్తుంటారు. అందుకు నిదర్శనమేమనగా, నమాజ్‌లు సల్పిన తరువాత మనలో ఉన్నటువంటి చిన్న పెద్ద చెడులు దూరమవుచున్నాయా? లేదా? చూసుకోవాలి. వాటి పట్ల అయిష్టత ఏర్పడుచున్నదా?లేదా?. మనలో సత్కార్యములు చేయుటకు ఆసక్తి పెరుగుచున్నదా? లేదా?. నిజాయితి వైపు మన అడుగులు పడుచున్నాయా? లేవా?. ఒకవేళ అలా జరుగనిచో వారిది కేవలం నామమాత్రపు నమాజ్‌లేనని గ్రహించాలి.” మస్జిద్‌లో నమాజ్ చేసిన తరువాత ఇతరులను గూర్చి ఆరోపణలు చేయడం, నిందలు మోపడం, అపోహలను సృష్టించడం, అనవసరపు విషయాలను గూర్చి చర్చించుకోవడం, నమ్మకద్రోహం చేయడం, సమావేశాలఉ కూడ ఒక విశ్వసనీయతతో కూడినవే. కావున పదవి దారులు గుర్తుంచుకోవలసిన విషయమేమేనగా, తమ జమాఅత్ సమావేశముల విషయములను తమ గృహములలో లేదా అసంబద్ధమైన వ్యక్తితో పంచుకోకూడదు. ఈ విషయములో ఆంక్షలుండవలెను. సమస్యలు మరియు అలజడులు ఎందుకు మొదలవుతాయనగా తమ తమ విశ్వసనీయమైన

సమాచారమును ఇతరులకు అందుతుంటాయి. కొందరు కొంత మంది గృహాల వద్ద వారిని హేళన చేయడం జరుగుతుంది. ఒకరి గౌరవంపై దాడి చేస్తుంటారు. కావున వారిట్లనిరి. ఇలాంటి లోపాలు, చెడులు మానవునిలో ఉన్నచో అలాంటివారికి నమాజ్‌లు ఏ విధముగా ప్రయోజనమును చేకూర్చును?.

యువకులలో అనేకులు నాకు లేఖలు వ్రాస్తుంటారు. కావున ఇట్టి విషయాలను గూర్చి నాకు తెలుస్తుంటాయి. కొందరి హెూదాదారుల ఇటువంటి నడవడికను చూచియే చాలా మంది యువకులు మొదట మెల్ల మెల్లగా దూరమైనారు, మస్జిద్ నుండి దూరమైనారు, అనంతరం ప్రార్థన నుండి దూరమైనారు, ఆపై అల్లాహ్ తఆలా నుండి దూరమైనారు. కావున ఇలాంటి వారి నమాజ్‌లు వారికి ప్రయోజనం చేకూర్చకపోవడంతోపాటు ఇతరులకు కూడ నష్టమును చేకూర్చును. భావితరాలను చక్కదిద్దాలంటే మొదట పెద్దలు, హెూదాదారులు తమలో ధర్మబద్ధత ఏర్పరచుకోవలసిన అవసరమున్నది. మరల వారిట్లనిరి. విశ్వాసిగా మారాలని కోరుకొను వ్యక్తికి ఇది మొదటి దశ. కష్టతరమైన దశ. చెడుల నుండి దూరముండుటయే ధర్మబద్ధత అనబడును.

మరో చోట వారిట్లనిరి. పెద్ద పెద్ద పావముల నుండి దూరముండుటయే ధర్మబద్ధత కాదని అతి చిన్న చిన్న పాపముల నుండి కూడ దూరముండవలెనని గుర్తుంచుకోగలరు. ఉదా॥ అవమానించు, హేళన చేయు సమావేశాలలో కూర్చోవడం, ఇతరులను లోపాలను ఎత్తి చూపుతూ వారిని హేళన చేయడం. లేదా అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్తలను కించపర్చే సమావేశాలలో కూర్చోవడం, లేదా అతని సోదరుని గౌరవనంకు భంగంను వాటిల్లింపజేయడం, ఒకవేళ వీటన్నిటిని చేయకున్నను చేయువారితో కలసి ఉండడం కూడ అల్లాహ్ దృష్టిలో పాపమనబడును. ఇలాంటి సమావేశాలలో కూర్చొని ఈ విధముగా మాట్లాడుకోవడం కూడ అల్లాహ్ దృష్టిలో నేరమగును. అలా వారు మాట్లాడకున్నను అటి మాటలను విన్నందుకు కూడ నేరమగును. ఎవరి హృదయములో రోగముండునో వారే ఇలాంటి పనులు చేయుదురు. ఒకవేళ అతని హృదయములో చెడుపట్ల పూర్తి అయిష్టత ఉన్నచో వారు ఇలా ఎందుకు చేయుదురు. అలాంటి సమావేశములో కూర్చోని ఎందుకు ఇలాంటి మాటలు ఆలకిస్తారు. మరల వారిట్లు తెల్పిరి. ఇలాంటి మాటలు వినువారు కూడ మాట్లాడినవారితో సమానమగుదురు. ఎవరైతే తమ నాలుకలతో ఇలాంటి మాటలు మాట్లాడెదరో వారు తప్పకుండా పట్టుబడుదురు. స్పష్టమైన నేరము క్రిందికి వచ్చెదరు. ఎందుకనగా వారు పాపము చేసినారు. కాని ఎవరైతే నిశబ్ధముగా ఉందురో వారు కూడ ఈ పాపపు కోణంలోకి వచ్చెదరు. వారు కూడ పాపులవుతారు. వారు కూడ శిక్షను అనుభవించవలసి ఉంటుంది. ఈ విషయమును చాలా శ్రద్ధగా గమనించవలెను. మరల వారిట్లు తెల్పిరి. ఈ విషయమును చాలా బాగా గుర్తుంచుకొనుము. పవిత్ర ఖుర్ఆన్‌ను తరచుగా పఠించుచు ఆలోచించవలెనని గుర్తుంచుకోగలరు. ఇది అల్లాహ్ తఆలా ఆదేశమైనందున గట్టిగా దృష్టియందుంచుకోవలెను.

కావున తప్పుడు మాటాలు వినికూడ మౌనంగా ఉండువారు, కేవలం వినసొంపు కోసం మాటలను ఆలకించేవారు అందరు అల్లాహ్‌కు సమాధానమివ్వవలసి యుండును. మరల ఈ విషయమును ఎంతో విపూలీకరించి ఇలా తెల్పిరి. తాను ఏ పాపము చేయలేదని ఒక విశ్వాసి సంతోషపడకూడదు. ఈ విషయమును ఇంతకు ముందు కూడ ప్రస్తావించాను. ఇతర జాతులకు చెందిన, ధర్మమునకు చెందిన వారిలో కూడ అనేకులు పాపాలు చేయని వారు కూడ ఉంటారు. ఎలాంటి పాపాము చేయనివారు హైందవులలో, క్రైస్తవులలో, ఇతరజాతులలో కూడ ఉన్నారు. ఉదా॥ అబద్ధము ఆడరు. ఇతరుల ధనమును అపహరించరు, అప్పులు ఎగవేయకుండా తిరిగి ఇచ్చెదరు. సామాజిక విషయాలలో కూడ సక్రమముగా ఉంటారు. కాని అల్లాహ్ తాలా మాత్రం ఇంతటి విషయముతోనే నేను రాజీ కాలేనని చెప్పుతున్నాడు. చెడులను విడనాడి సత్కార్యములు చేయవలెను. అలానికిచో స్వచ్ఛత లభించదు. పాపములతో మాత్రమే దూరముండక పుణ్యములు కూడ చేయవలెను. లేనిచో విముక్తి లభించదు. తాను పాపమునకు పాల్పడనని గర్వపడేవారు అవివేకులు. మానవున్ని ఇస్లాం ఇంతటికే పరిమితం చేసి విడిచిపెట్టక రెండు విభాగాలను అనగా దుష్టత్వములు, పాపములను పూర్తిగా విడిచిపెట్టుట, పుణ్యములను సంపూర్ణ విధేయతతో ఆచరించుటను ఆశించును. ఈ రెండు విషయములు ఏర్పడనంత వరకు మోక్షము లభించదు.

(సేకరణ, మల్ఫూజాత్ సంపుటి 8, పుట 371-378, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లనిరి: “ నేను జమాఅత్ సభ్యులకు తెల్పునదేమనగా, మీరు ధార్మికతను, పవిత్రతలో అభివృద్ధి చెందుము. అప్పుడే అల్లాహ్ తాలా మీతో ఉండును. ఇన్నల్లాహ మ అల్లజీన అత్తఖౌ వల్లజీనా హుం ముహ్‌సినూన్ (అన్నహల్: 129).( అనగా అల్లాహ్ తాలా ధార్మికతను అవలంభించువారితో, సత్కార్యములు చేయువారితో, ఉపకారములు చేయువారితో ఉండును.) మరల ఇట్లనిరి: ‘‘ నిశ్చయముగా గుర్తుంచుకొనుము. ఒకవేళ మీరు ధార్మికతను అవలంభించనిచో, సత్కార్యములను ఆచరించి చూపినచో అందులో అధికభాగంను పొందనిచో అల్లాహ్ తాలా అందరికన్న ముందుగా మిమ్ములనే నాశనం చేయును. ఎందుకనగా మీరు ఒక సత్యాన్ని స్వీకరించారు. కాని ఆచరణకు మాత్రం నిరాకరించారు. బైఅత్ చేశానని ననమ్మకముతో ఉండకుము, దీనికే గర్వించకుము. ధార్మికతను దాని పూర్తి స్థాయిలో అవలంభించనంత వరకు మీరు ఏ మాత్రం కాపాడబడరు. ఒకవేళ దేవునితో ఎలాంటి అనుబంధము లేనిచో అట్టివారికి అతడు కొంత సమయాన్ని ఇచ్చును. మన వ్యతిరేకులు కూడ అతని సృష్టికి చెందినవారే. మీరు కూడ అతని సృష్టికి చెందినవారే. మీ వాగ్దానాలు, ఆచరణలు ఒకటి కానంత వరకు కేవలం సిద్దాంతపరమైన నమ్మకం ఏ విధముగా సహాయపడదు.” ఇతర ముసల్మానులు కూడ ఈ సిద్ధాంతములను విశ్వసించెదరు. అల్లాహ్ ఒక్కడే. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబీయ్యిన్. పవిత్ర ఖుర్ఆన్ అంతిమ శాసన గ్రంథము. ఈ విశ్వాసాలు మనవి కూడ మరియు వారివి కూడ. కాని ఒకవేళ వాగ్దానాలలో, ఆచరణలో భేదములన్నచో అప్పుడు సిద్ధాంతములు ఏవిధముగా ఉపయోగపడవు. ఆచరణయే ముఖ్యం. ఇందుకూ మనం ప్రయత్నించవలెను. అందుకే కేవలం ఇస్లాంను స్వీకరించడం చాలదు. అహ్మదిగా మారడం చాలదు. అల్లాహ్ ఆశించినట్లుగా తమను తాము అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా మార్చుకొనుటకు ప్రయత్నించవలెను. ఒక స్వచ్ఛమైన విశ్వాసిగా నడుచుకొనుటకు ప్రయత్నించవలెను.

మరల వారిట్లనిరి. “ఆచరణ రూపంలో చూపించవలెనని అల్లాహ్ తఆలా కోరుచున్నాడు. అనగా అతడు మీకు తొడుగా వుండుటకు తమ కర్మలతో సత్యమును చూపవలెను. దయ, సద్గుణములు, ఉపకారము, సత్కర్మలు, సానుభూతి, వినమ్రత, నిరాడంబరతలో ఎలాంటి తగ్గుదల ఉన్నను అట్టి పక్షమే మొదట నాశనమగునని నాకు తెలుసు.” మరల ఇట్లనిరి. “మూసా అలైహిస్సలాం కాలంలో వారి సమాజికులు దేవుని ఆదేశాలకు ఏ మాత్రం విలువన్విలేదు. అందుకే వారి సమాజంలో మూసా అలైహిస్సలాం ఉన్నప్పటికి వారు పిడుగుపాటు శిక్షలకు గురి నాశనమైనారు.” (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 144-145 ఎడిషన్ 1985) అలాంటప్పుడు కేవలం మీరు నా బైఅత్ చేసి ఎలా రక్షించబడుదరని ఆలోచిస్తున్నారు?.

మరల వారు ధర్మమునకు ప్రాపంచముపై ప్రాధాన్యత నివ్వవలెనని తెల్పుచూ అనంతరం అనుచరుల ఉదాహరణ నిస్తూ వారిట్లనిరి. “ ఈ స్థితి మానవులలో ఏర్పడుట అంత సులభము కాదు. ” ధార్మికమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చుట, ధార్మికతను అవలంభిచుట సామాన్యమైన విషయం కాదు. మరల వారిట్లు తెల్పిరి. అనుచరులు ఎటువంటి ఉదాహరణ చూపిరి. అల్లాహ్ తఆలా మార్గములో ప్రాణాలర్పించుటకు సిద్ధమైరి. “ అల్లాహ్ తఆలా మార్గములో ప్రాణాలర్పించుటకు సిద్ధమగు స్థితి మానవునిలో ఏర్పడుట సులభమైన విషయము కాదు. కాని ఈ కర్తవ్యమును వారు నెరవేర్చిరని అనుచరుల స్థితితో స్పష్టమగుచున్నది. ఈ మార్గములో ప్రాణాలర్పించాలని వారిని ఆదేశించగా వారు మడమ త్రిప్పి చూడలేదు. కనుక ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుట చాలా ముఖ్యము. (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 297, ఎడిషన్ 1985) గత కొన్ని జుమాలుగా నేను అనుచరుల జీవిత చరిత్రను గూర్చి జుమా ప్రసంగాలు ఇస్తున్నాను. ఎన్నో చిత్ర విచిత్రమైన ఘటణలు మన ముందుకు రావడం జరుగుతుంది. ఎలాంటి త్యాగాలు చేశారో చూడండి. ఏ విధముగా వారు తమలో సత్కార్యములను అలవర్చుకున్నారో చూడండి. వారి ప్రార్థన ప్రామాణికమును చూడండి. ఏ విధముగా వారు ధార్మికతను అలవర్చుకున్నారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా అనుచరులు నక్షత్రములను పోలినవారిని, వారిలో ఎవరిని అనుసరించిన కూడ మార్గదర్శకమును పొదెదరని సెలవిచ్చారు. ( మిర్కాతుల్ మఫాతియా షరలహ్ మిష్కాత్ సంపుటి 11, పుట 162 హదీస్ 6018) కావున అట్టివారు మనకు ఆదర్శవంతులు.

మరల వారిట్లనిరి. “ మరల గుర్తుంచుకొనుము . ఎవరి లక్ష్యము

ప్రాపంచికమును పొందడమో వారు ఈ జమాఅత్‌లో ఉన్నప్పటికి అల్లాహ్ దృష్టిలో వారు ఈ జమాఅత్‌లో లేనట్లే. ఎవరైతే ప్రపంచమును విడనాడెదరో వారే అల్లాహ్ దృష్టిలో ఈ జమాఅత్‌లో ఉన్నట్లు. కావున ప్రపంచమును వీడినచో నేను నాశనముగుదునని భావించకుము. ఎందుకనగా అదే దేవుడిని గుర్తించుటకు ఒక చక్కని మార్గం. అల్లాహ్ తాలాకే అంకితమైన వ్యక్తిని అతడు ఎన్నడు నాశానం చేయడు. పైగా అల్లాహ్ తాలా అతడి సంరక్షకుడిగా మారును. అల్లాహ్ తాలా దయగలవాడు. అతడి మార్గంలో ఎవరైనా ఏదైనా పోగొట్టుకున్నచో తిరిగి వారు దానినే పొందెదరు. అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించువారే అల్లాహ్ ప్రీతి పాత్రులకు అర్హులగుదురు, వారి సంతానంనకు కూడ శుభములు జరుగును. అల్లాహ్ తాలా యొక్క స్వచ్ఛమైన విధేయులైన వారి సంతానం ఎన్నడు నాశనం కాలేదు. అలా కాబోదు కూడ. అల్లాహ్‌ను వీడి ప్రపంచముపైనే ఎక్కువ మొగ్గుచూపువారే ప్రపంచములో త్వరగా నాశనమగుదురు. ప్రతి ఒక్క ఆజ్ఞ అల్లాహ్ నుండే వెలువడునదేది సత్యం కాదా?. అతడి అనుగ్రహం లేనిదే ఏ వ్యాజ్యమును గెలువలేవు. ఎలాంటి విజయమును సాధించలేరు. ఎలాంటి సుఖ సంతోషాలు లభించవు. సంపద ఉండవచ్చును. కాని మరణించిన తరువాత ఆ సంపద అతని భార్య పిల్లలకు ఉపయోగపడునని ఎవరు ఖచ్చితముగా చెప్పగలరు." మరణించిన తరువాత వారి సంపదంతయు హరించిపోవు సందర్భాలు, సంఘటణలు ఎన్నో మన ముందు గలవు. " ఈ విషయాలను శ్రద్ధతో ఆలోచించుము. తమలో ఒక నూతన మార్పుకు నాంది పలుకుము. "

మరల ఇట్లనిరి. "నేటి వరకు కొనసాగుచున్న ఈ ప్రశంసలు కేవలం అల్లాహ్ తాలా కనికరం వలనే సాధ్యమవుచున్నది. కాని ఎప్పుడైనా ఏదైనా ఇబ్బంధి లేదా కష్టము వచ్చినచో అవి మానవున్ని నగ్నంగా చేయును. ఆ సమయంలో హృదయంలో ఉన్నటువంటి జబ్బు తన పూర్తి ప్రభావాన్ని బయటికి తెచ్చి అతనిని నాశనం చేయును. " (మల్పూజాత్ సంపుటి 8, పుట 297-298) ఇది వారి (అ) గారి సమయంలోని హెచ్చరిక. ఆ నాటి ధార్మికత, సత్కార్యముల ప్రామాణాలు ఎంతోఉన్నత స్థాయిలో ఉండేవి. అయినా కూడ వారి హృదయములో కొంత బాధ ఉండేది. నేడు మనము మన పరిస్థితులను చూసుకొని మనం చేసే వాగ్దానమేమిటి? మన సత్కార్యముల ప్రామాణికము ఏ స్థాయిలో ఉన్నది అని స్వయముగా మనలను మనమే పరిశీలించుకోవచ్చును.

మరల వారు (అ) ఎవరు స్వచ్ఛమైన విశ్వాసి?. ఈ విషయమును తెల్పుచూ ఇట్లనిరి. నిశ్చయముగా గుర్తుంచుకొనుము. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చిన వారే అల్లాహ్ తఆలా దృష్టిలో విశ్వాసులు, బైఅత్‌లో ప్రవేశించినట్లగును. ప్రపంచ ఉద్దేశములకు ప్రాధాన్యతనిచ్చినచో ఈ ప్రతిజ్ఞను భంగము చేసి, అల్లాహ్ తఆలా దృష్టిలో నేరస్తునిగా నిలుచును. ఇట్లనిరి. మానవుని ఆచరణ స్థితి చక్కబడనంత వరకు మాటలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఇవి కేవలం నోటి మాటలగును. హృదయములో ప్రవేశించినదే నిజమైన విశ్వాసము. అనంతరం అతని కర్మలు దాని ప్రభావముతో ప్రకాశించవలెను. హజ్రత్ అబూబకర్ (రజి) మరియు ఇతర అనుచరులు స్వచ్ఛమైన విశ్వాసులు. ఎందుకనగా వారు అల్లాహ్ తాలా మార్గంలో ధనమునే కాకుండా తమ ప్రాణాలను కూగ అర్పించారు. ఏ విధముగా వెనకాడలేదు."

మరల ఇట్లనిరి. " నాకు పదే పదే ఈ ఆలోచన వస్తుంది. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం నా హృదయములో నిలిచిపోతుంది. వారి సమాజం ఎంతటి శుభప్రదమైనది. వారి దైవశక్తి ఎంతటి ప్రభావాన్ని చూపినదో చూడండి. ఆ జాతిని ఈ స్థాయికి చేర్చినది. వారు (స) వారిని ఏ స్థాయి నుండి ఏ స్థాయికి చేర్చినారో ఒక్కసారి ఆలోచించి చూడండి. ఒక సమయంలో అన్ని నిషేధితాలు వారి కొరకు అమృతమయమైనవిగా ఉండేవి. దొంగ తనం, మధ్యపానం, జూదం, వ్యభిచారం, కుట్రలు, కుతంత్రాలు అన్ని అలవాట్లు వారిలో ఉండేవి. వారిలో లేని పాపమంటు ఏమి లేకుండెను. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహ సహచర్యంతో, క్రమశిక్షణతో వారు ప్రభావితులైనారు. వారిలో మార్పు సంభవించినది. అట్టి మార్పుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాక్ష్యమిచ్చిరి. అల్లాహ్ అల్లాహ్ ఫి అస్‌హాబి. ఒకవిధముగా వారు మానవ భౌతికాయంను వీడి దైవ ప్రతిమలుగా నిలిచారు. వారు దైవదూతలను పోలిన స్థితికి చేరుకొనిరి. వారు యఫ్ అలునా మ యుమరూన్ (అన్నహల్ :51) అనగా వారికి ఆదేశించినదే ఆచరించి చూపెదరు. అందుకు ప్రతి రూపంగా మారిపోయారు. అనుచరుల స్థితి ఇటులనే మారెను. వారి హృదయ సంకల్పములు, మానసిక కోరికలు పూర్తిగా మాయమైపోయెను.

(మల్పూజాత్ సంపుటి 8, పుట 296-297)

ఇంకా వారిట్లనిరి. బైఅత్ చేసిన తరువాత ఒక అహ్మది ఏమి చేయవలెను, జమాఅత్‌తో గట్టి సంబంధము ఎలా ఏర్పరచుకోవలెనో సూచించు ఇట్లనిరి. వారి కాలంలో వారితోను. ఆ తరువాత వారు చెప్పినట్లుగా నా తరువాత ఖిలాఫత్ పరంపర కొనసాగును. అది శాశ్వతమైనది. దానితో కూడ సంబంధమును ఏర్పర్చుకోవలెను.

వారిట్లనిరి: "వృక్షముతో ఏ కొమ్మకు సంబంధముండదో అది చివరకు ఎండిపోవును. సజీవ విశ్వాసము గల వ్యక్తి ప్రపంచముతో భయపడడు. అతనికి ప్రపంచము అన్ని విధాలుగా లభించును. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవాడే శుభమైన వ్యక్తి. కాని ధర్మముపై ప్రాపంచికమునకు ప్రాధాన్యతనిచ్చే వ్యక్తి శవముతో సమానం. అతడెన్నడు నిజమైన సహాయమును పొందలేడు. ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చుచు అందులో ప్రగతి చెందుటకు ప్రయత్నించినప్పుడే ఈ బైఅత్ పనికి వచ్చును. మరల ఇట్లనిరి. బైఅత్ ఒక బీజము. అది నేడు విత్తబడినది. ఒకవేళ ఒక రైతు కేవలం భూమిలో విత్తనాలు చల్లి ఊరుకున్నచో సరిపోదు. దాని ఫలములు పొందుటకు చేయవలసిన పనులన్ని చేయవలెను. భూమిని దుక్కి చేయకుండా, నీటిని సాగు చేయకుండా, సమయాన్ని బట్టి ఎరువులు వేయకుండా, ఆ పంటను కాపాడకుండా కూర్చున్నచో ఆ రైతు ఆ పంట నుండి ఫలితమును పొందునా?." ఈ ప్రాంతమంతయు వ్యవసాయపు ప్రాంతము. ఇక్కడి వచ్చిన వారందరు గ్రామాల నుండే ఇక్కడి వచ్చారు. వారందరికి కూడ ఈ విషయం తెలుసు. విత్తనం జల్లిన తరువాత సరిగా చూసుకొననిచో పంటరాదనే విషయం కూడ వారికి తెలుసు. కావున ఇక్కడికి వచ్చిన వారికి, రాబోవు వారికి నేను తెల్పునదేమనగా, అల్లాహ్ తాలా మీకు ఇక్కడ ప్రశాంతమైన వాతవరణమును అందించాడు. స్వతంత్రమును ఇచ్చినాడు. ధార్మిక స్వేచ్ఛను సమకూర్చినాడు. కావున మీరందరు ఆరాధనల హక్కులను చెల్లించాలి. ధార్మిక ప్రచారం చేయాలి. కావున ఇక్కడ ఉన్నటువంటి అమ్మదీయులందరు ప్రత్యేకించి పాకిస్తాన్ నుండి ఇక్కడి వచ్చి నివాసం ఏర్పర్చుకున్నవారు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా ఆదేశాలను పూర్తిగా ఆచరించుటకు తమ శక్తి మేరకు ప్రయత్నించవలెను.

మరల ఇట్లనిరి. తమ పంట పొలాలను, తోటలను సరిగా చూసుకొననిచో " వారి పంటలు తప్పకుండా నాశనమగును. ఎవరైతే చక్కగా వ్యవసాయం చేయుదురో వారి పంటలే చక్కగా ఉండును. కావున ఒక విధమైన బీజమును నేడు మీరు కూడ విత్తినారు. ఎవరి అదృష్టములో ఏమి ఉన్నదో అల్లాహ్ తాలాయే ఎరుగును. కాని ఆ విత్తనమును కాపాడుటకు ప్రయత్నించువారే అదృష్టవంతులు. అభివృద్ధి కొరకు స్వయముగా దుఆలు


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహాము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్పూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

చేస్తుంటాడు. నమాజులలో ఒక రకమైన మార్పు కలుగవలెను. ( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 37-38, ఎడిషన్ 1985) నమాజుల పట్ల శ్రద్ధ యుండవలెను. మస్జిదులు నిర్మించినప్పుడు వాటి హక్కు చెల్లించుటకు కృషి చేయవలెను.

మరో ముఖ్యమైన ఉపదేశము చేయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నేడు కాలము చాలా చెడిపోవుచున్నది. విభిన్న రకాల అన్యారాధనలు, నూతనాచారములు, అనేక దుష్టత్వములు ఏర్పడినవి. బైఅత్ సందర్భమున ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తానని చేయు ప్రతిజ్ఞ అల్లాహ్ తఆలా ముందు చేసిన ప్రతిజ్ఞ అగును. కనుక మరణించేంత వరకు దీనిని మంచిగా పాటించుము. లేనిచో బైఅత్ నిరర్థకమగును. పాటించినచో అల్లాహ్ తఆలా ధర్మము, ప్రాపంచికములో శుభము కలిగించును. అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు ధార్మికతను అవలంభించుము. కాలం చాలా చెడుగా మారుతుంది. దేవుని ఆగ్రహం అవతరించబోవుచున్నది. ఎవరైతే తనను తాను అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా మార్చుకొనునో అతడు తన ప్రాణంపై తన కుటుంబీకులపై దయ చూపిన వాడగును. చూడండి. మానవుడు రొట్టెలు భుజించును. తన సంతృప్తిగా భుజించనంత వరకు అతని ఆకలి దూరం కాదు. ”

( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 75, ఎడిషన్ 1985)

దేవుని ఆగ్రహం అవతరంచునని వారు (అ) తెల్పిరి. కావున ఒక్కసారి ఈ విషయమును మనము పరిశీలన దృష్టితో చూసినచో, అంచనాలు వేసినచో ప్రపంచములో వచ్చిన ప్రకృతి వైపరిత్యాలు, భుకంపాలు, వరదలు, ఇవన్ని గత 100 సంవత్సరాల కాలంలో అధికముగా వచ్చినవి. అంతకు పూర్వం ఇంతగా ఎన్నడు రాలేదు. ఇక్కడ వర్షాలు పడుతుంటాయి, కూడ వరదలు వస్తుంటాయి. అధిక సంఖ్యలో వస్తునే ఉన్నాయి. ప్రతి సారి ఈ విధముగా గత 500 సంవత్సరాలలో ఇలా ఎన్నడు రాలేదు, ఇదే మొదటిసారి అని తెలుపడం జరుగుతుంది. ఇవన్నియు ఏమిటి?. ఆలోచించవలసిన విషయాలు. ప్రపంచీకులు ఈ విషయాలను అర్థం చేసుకోలేరు. కాని మనము వీటిని అర్థం చేసుకోవాలి. ఇవి అల్లాహ్ తాలా ఆగ్రహానికి చిహ్నాలని గుర్తుంచుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా ఈ విషయాలను గూర్చి హెచ్చరించిరి. అందుకే మన సంస్కరణ వైపు మనము దృష్టి సారించవలెను. నేడు సంభవించు ప్రకృతి వైరీత్యాలు సాధారణమైనవి కావు, వంద సం॥ల క్రింత వాటి గురించి భవిష్యవాణి చేయబడెను, వాటి నుండి తప్పించుకొనుటకు మానవుడు అల్లాహ్ తఆలా ఆశ్రయించడం తప్ప మరో మార్గము లేదని ప్రపంచానికి తెలుపవలెను. ఇప్పటికి మేల్కొనకపోయినచో తప్పించుకొనుట కష్టతరమగును. ఇదే విధంగా మానవుడు స్వయంగా కష్టములను సృష్టించుకొనెను. యుద్ధములు సంభవించుచున్నవి, హింసకు పాల్పడుచున్నారు. అయినను అల్లాహ్ తఆలా చాలా వ్యవధి ఇచ్చుచున్నాడు. అల్లాహ్ తఆలా దృష్టిలో ఆ హింస హద్దులు దాటినప్పుడు హింసకు పాల్పడే జాతులు నాశనమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఒక పద్యములో చెప్పిన విధంగా ఈ క్రింది వారు మాత్రమే అప్పుడు రక్షింపబడుదురు.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے — جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار

అనగా అగ్నియే, కాని గొప్ప శక్తులు గల అల్లాహ్ తఆలాను ప్రేమించువారు మాత్రమే ఆ అగ్ని నుండి రక్షింపబడుదురు. (దుర్రెసమీన్: 154)

కనుక ఇటువైపు చాలా శ్రద్ధ అవసరమున్నది. తమను తాము రక్షించుకొనుటకు, ప్రపంచమును రక్షించుటకు కూడ మనము చాలా కృషి చేయవలసిన అవసరమున్నది. మనము అల్లాహ్ తఆలాను పొందుటకు శక్తిమేర తమ ప్రతిభను వినియోగించవలెను.

మరల వారిట్లనిరి: “మానవుడు రొట్టెలను భుజించును. తాన శరీరమునకు సరిపడునంత భుజించనంత వరకు అతనికి ఆకలి తీరదు. ఒకవేళ అతడు ఒక రొట్టె ముక్కను భుజించినచో అతని ఆకలి తీరిపోవునా?. అలా ఎన్నడు కాదు. ఒకవేళ అతడు ఒక చుక్క నీటిని తన గొంతులో వేసుకున్నచో అతని దాహం తీరిపోవునా? అలా ఎన్నడు తీరదు. అలా కొన్ని చుక్కలు వేసుకున్నను అతడు చివరికి మరణించును. ప్రాణం కాపడుకొనుటకు అతడు భుజించవలసినంత అహారమును భుజించనంతవరకు , సేవించవలసిన నీటిని సేవించనంత వరకు అతడు తన ప్రాణాలను కాపాడుకోలేడు. ఈ స్థితియే మానవుని ఆధ్యాత్మికతకు వర్తిస్తుంది. అతని ధార్మికతకు సరిపడునంత ధైవభీతిని ఏర్పర్చుకోనంత వరకు అతడు సజీవముగా ఉండలేడు. ధార్మికతను, నిష్టాపరతను కూడ ఆకలి తీరునంత వరకు అన్నపానియాలను సేకరించునంతగా సేకరించవలెను.”

మరల ఇట్లనిరి. “ మరల గుర్తుంచుకొనుము. అల్లాహ్ ఆదేశాలలో కొన్నింటిని వదిలి వేయుట అనగా అతని ఆదేశాలన్నింటిని వదిలి వేయడమేనని అర్థం. కొంత భాగం అల్లాహ్‌కు, మరి కొంత భాగం షైతాన్‌కు అయినచో అట్టి భాగాలను అల్లాహ్ ఏ మాత్రం ఇష్టపడడు. మానవుడు అల్లాహ్ తాలా వైపు మ్రొగ్గు చూపుటకే అల్లాహ్ తాలా ఈపరంపరపు ఏర్పర్చినాడు. అల్లాహ్ వైపు ప్రయాణించడం కష్టమైన విషయమే. ఒక విధాముగా అది మరణంను పోలి ఉండును. కాని చివరికి అందులోనే జీవితం గలదు. తనలో నుండి షైతాన్ భాగంను తీసి వేసినవారే పుణ్యాత్ములు. అతని గృహంలో, అతని కుటుంబములో, అతని గ్రామములో శుభములు కురియును. కాని అతని భాగం కొద్దిగా ఉన్నచో అతడు పుణ్యుడు కాలేడు. ఎప్పటి వరకైతే బైఅత్‌ను ఆచరించి చూపరో అప్పటి వరకు బైఅత్‌కు ఎలాంటి ప్రాముఖ్యత లేదు. ఏవిధముగానైతే ఒక వ్యక్తి ముందు నీవు అనేక విషయాలు నోటితో వాగ్దానాలు చేసి వాటిని ఆచరించనిచో అతడు ఆనందించడు. అదే విధముగా దేవుడు కూడ. అతడు అందరికన్న ఎక్కువ పౌరుషం గలవాడు. అతని అనుసరిస్తూ, అతని శత్రువును అనుసరించడం సాధ్యమగునా? దీనినే దాంభికమందురు. ఈ విషయములో మానవుడు జైద్ , బకర్ వంటి వారిని గూర్చి పట్టించుకోకూడదు. మృత్యువు వచ్చునంత వరకు దానిపై స్థిరపడి ఉండాలి. ” అనగా ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నివ్వవలెను.

మరల ఇట్లనిరి. “ చెడు రెండు రకాలు. ఒకటి దేవునికి సాటిని కల్పించడం, అతని వైభవాన్ని గుర్తించకపోవడం. అతనిని ఆరాధించుటలో, అతనిని అనుసరించుటలో అలసత్వం చూపడం. రెండవది అతని దాసులపై కనికరం చూపకపోవడం. వారి హక్కులను నెరవేర్చకపోవడం. ఈ రెండు రకాల చెడులను నీవు అలవర్చుకోనకుము. దేవుని పట్ల విధేయత చూపుటలో నిమగ్నమవుము. అతనితో చేసిన బైఅత్‌పై స్థిరముగా ఉండుము. దేవుని దాసులకు ఇబ్బందులు కలిగించకుము. పవిత్ర ఖుర్ఆన్‌ను భక్తి శ్రద్ధలతో పఠించుము. దానికి అనుగుణముగా ఆచరించుము. అన్ని రకాల హేళనల నుండి, అనవసరపు విషయాల నుండి, అన్యారాధన ల నుండి పూర్తిగా దూరముండుము. ఐదు పర్యాయములు నమాజ్‌ను సల్పుము. అల్లాహ్ తాలా ఏ ఆదేశాన్ని కూడ నీవు చిన్న చూపు చూడకుము. శరీరమును, మనస్సును అన్ని రకాల దుర్గందముల నుండి పరిశుభ్రము చేసుకొనుము. ఈర్ష్య, అసూయలను వదిలి వేయుము. వీటినే అల్లాహ్ తాలా మీ నుండి కోరుకుంటున్నాడు. ”

( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 75-76, ఎడిషన్ 1985)

బైఅత్ హక్కు చెల్లించుచు తమలో పవిత్ర మార్పులు కల్పించుకొనువారమగుదుము గాక! ప్రపంచములో నివసించుచు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చువారమగుదుము గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన శుభ వాగ్దానములకు వారసులగదుము గాక!

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**ఇమామ్ వాఖ్యములు**

**“ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును”**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

( 16వ పేజి తరువాత చదువుము.)

మీరు సహనశీలురు, మర్యాదస్తులు, బంధుత్వమును నిలబెట్టువారు. అల్లాహ్ తప్ప మరొక దైవము ఉన్నచో నేడు మాకు కొంతైన సహాయము చేసేదని నాకిప్పుడు అర్థమైనదని బదులిచ్చెను. మరల రసూలులల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబూసుఫ్యాన్ ! నేను అల్లాహ్ ప్రవక్తనని నీవు తెలుసుకునే సమయం ఇంకా రాలేదా? అని ప్రశ్నించగా, అందుకు అతడు ఓ రసూలుల్లాహ్! నా మనస్సులో మరి కొన్ని సందేహములు గలవని బదులిచ్చెను. కాని అబూసుఫ్యాన్‌తో ముస్లింల కదలికలను తెలుసుకొనుటకు వచ్చిన ఆ ఇరువురు మాత్రం వెంటనే ఇస్లాంను స్వీకరించిరి. ఆ దృశ్యమును చూసిన అబూసుఫ్యాన్ కూడ తరువాత ఇస్లాంను స్వీకరించినను మక్కాను జయించబడిన తరువాతయే అతను మనస్ఫూర్తి పూర్తిగా ఇస్లాంకు విధేయతను చూపించాడు. అబూసుఫ్యాన్ అనుచరులలో ఒకరైన హకీమ్ బిన్ హజామ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్! మీరు మీజాతిని నాశనం చేయుటకు ఈ సైన్యంతో వచ్చినారా? అని విన్నవించుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరు హుదేబియాలో కుదుర్చుకున్న శాంతి ఒప్పందమును ఉల్లఘించిరి, ఖజాఅ జాతిపై క్రూరముగా దాడి చేసిరి. అల్లాహ్ శాంతి ప్రసాదించిన పవిత్ర ప్రాంతములో యుద్దము చేసిరి అని బదులిచ్చిరి. అందుకు హకీమ్ బిన్ హజమ్ ఓ రసూలుల్లాహ్ ! అవును. నిస్సందేహముగా మీ జాతి వారు అటులనే చేశారు. కావున మీరు మక్కా పై దాడి చేయుటకు బదులుగా వాహజిన్ జాతిపై దాడి చేయవచ్చును కదా అని మరల విన్నవించుకోగా, ఆ జాతి కౄరమైనదే, కాని మక్కాపై విజయము, ఇస్లాం అధిక్యమును, వాహజిన్ పరాజయములన్నింటిని నా ద్వారా పూర్తి చేయాలని నేను అల్లాహ్‌తో ఆశించుచున్నానని హుజూర్ (స) మరల సమాధానమిచ్చిరి. అప్పుడు అబూసుఫ్యాన్ ఓ రసూలుల్లాహ్! మక్కావారు ఖడ్గము పట్టుకొననిచో వారు శాంతియుతముగా ఉండగలరా? అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) అవును, తమ ఇంటి ద్వారములు మూసుకున్న ప్రతి ఒక్కరు, కాబా మస్జిద్ ప్రశించిన ప్రతి ఒక్కరికి, ఆయుధాలను పడవేసిన ప్రతి ఒక్కరికి, హకీమ్ బిన్ హజమ్ గృహములో ప్రవేశించిన ప్రతి ఒక్కరికి, హ్రజత్ బిలాల్ సోదరుని పతాకము క్రిందికి చేరిన ప్రతి ఒక్కరికి శాంతి చేకూరునని సమాధానమిచ్చిరి. అప్పుడు హ్రజత్ అబ్బాస్ ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! అబూసుఫ్యాన్ కూడ గౌరవము గల వ్యక్తి కావున అతని గౌరవమును కూడ దృష్టియందుంచుకున్నచో బాగుండునకదా! అని విన్నవించుకోగా అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా మంచిది ఎవరైతే అబూసుఫ్యాన్ గృహములో ప్రవేవించెదరో వారు కూడ శాంతిని పొందెదరని ప్రకటించిరి.

ఒకవైపు సైన్యము మక్కావైపునకు ప్రయాణించుటకు పూర్తిగా సిద్ధమై హుజూర్ (స) అనుమతి కోసం ఎదురుచూడసాగెను. విషయం తెలుసుకున్న హుజూర్ (స) సైన్యమునకు అనుమతినిచ్చిరి. సైనికులు ఉద్రేకము, ధృడసంకల్పము, ధైర్యముతో ముందుకు సాగుచుండెను. వారిని చూడగానే అబూసుఫ్యాన్ గుండే తల్లడిల్లిపోయినది. ఆ ప్రాంతము నుండి సైన్యము పూర్తిగా వెళ్ళిపోయినా తరువాత హ్రజత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌తో నీ ఒంటెను వేగంగా పరుగెత్తించుకొని మక్కా చేరుకొనుము. మరియు మక్కా వారికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకోబోతున్నట్లుగా మరియు మక్కా వారు శాంతియుతముగా ఉండుటకు ప్రకటించిన నిబంధనలను కూడ వారికి తెలియజేయమని చెప్పి పంపిరి.

మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యాధికారులతో మీతో ఎవరైన యుద్ధమునకు తలపడనిదే మీరు యుద్ధం ప్రారంభించకూడదని గట్టిగా ఆదేశించిరి. కాని ఖాలిద్ బిన్ వలీద్ ఏ దిశ నుండి మక్కాలోకి తన సైన్యముతో ప్రవేశించిరో ఆ దిశవైపు గల మక్కా వాసులకు శాంతి నిబంధనల గూర్చి ఎలాంటి సందేశం అందలేదు. కావున వారు ముసల్మానులను ఎదుర్కొనుటకు ప్రయత్నించగా ముందుగా వారికి నచ్చజెప్పటం జరిగింది. అయినా కూడ వారు తమ వైఖరిని వీడనందువలన, ముసల్మానులపై బాణాలతో దాడి చేసినందున తప్పని పరిస్థితులలో వారితో యుద్ధం చేయవలసి వచ్చిది. ఈ విషయం తెలుసుకున్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాలిద్ బిన్ వలీద్‌ను యుద్ధం చేయకుండా ఆపుటకు తమ వద్దకు పిలిపించుకొనిరి. అప్పటికే మక్కాను ముసల్మానులు జయించిరి. ఈ విజయంను గూర్చి మక్కా మొత్తం సమాచారం అందించడం జరిగింది. ఖాలిద్ బిన్ వలీద్ చేసిన యుద్ధములో 24 మంది మక్కా వాసులు హతులైనారు. ఈ ఘటన తప్ప మరే ఘటన సంభవించకుండానే మక్కా పట్టణం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధినంలోకి వచ్చినది.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ప్రవేశించిన రోజు దైవికముగా సోమవారమై యుండెను. వారు(స) సూర్ అనే గుహ నుండి బయటికి వచ్చి హ్రజత్ అబూబకర్ (రజి)తో మక్కా వీడి మదీనాకు ప్రస్థానం చేసిన రోజు కూడ సోమవారమే. కావున అదే రోజు మరల ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో విజయోత్సవంతో ప్రవేశించడం నిజముగా ఒక అద్భుతము.

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 15 - 22 NOV 2018 Issue No. 46 - 47

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.

**“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## మక్కా విజయము:–

మక్కా వారి కోరిక మేరకు అబూసుఫ్యాన్ మదీనా చేరుకొని హుదైబియా శాంతి ఒప్పంద సమయమున నేను లేను. ఆ ఒప్పందము గూర్చి నాకు తెలియదు. కావున నేడు మనము ఒక నూతన ఒప్పందము కుదుర్చుకొనవలెనని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఒత్తిడి చేయసాగెను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని సమాధానమిచ్చినచో చేయబోవును పనిని గూర్చి ఎదుటివారు అంచనా వేయుదురని భావించి అతనికి ఎలాంటి సమాధానం ఇవ్వకుండిరి. అందుకు అబూ సుఫ్యాన్ నిరాశ చెంది, భయముతో మస్జిద్‌లో నిలబడి ముస్లిములను ఉద్దేశించి ఓ ప్రజలారా! నేను మక్కా వారి తరుపున మీతో ఒక నూతన శాంతి ఒప్పందమును కుదుర్చుకొనుటకు వచ్చానని ప్రకటించుకొనెను. అతని ప్రకటనను వినిన ముస్లింలు అతని అవివేకముపై నవ్వుకోసాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి ఓ అబూసుఫ్యాన్ ! నీవు ఇది ఏక పక్షమున ప్రకటించుచున్నావు. మేము నీతో ఎలాంటి ఒప్పందము కుదుర్చుకోలేదని బదులిచ్చిరి.

ఈ లోగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నలువైపులా ఉన్న ముస్లిం జాతుల వద్దకు దూతలను పంపిరి. ఆపై మదీనా వారికి ముస్లిం జాతులన్ని సిద్దమై అవి మక్కావైపు బయలుదేరి మార్గమధ్యలో కలుస్తాయని సమాచారం అందిన తరువాతయే మదీనా వారు ఆయుధాలు ధరించవలెనని ఆజ్ఞాపించిరి.

క్రీ॥ శ॥ 630వ సం॥ జనవరి మొదటి తేదీన ఈ సైన్యము మదీనా నుండి బయలుదేరగా, మార్గ మధ్యలో నలు వైపుల నుండి ముస్లిం జాతులు వచ్చి చేరుకొనెను. అలా కొన్ని మైళ్ళు ప్రయాణించిన తరువాత ఈ సైన్యము ఫారాన్ వనములోకి ప్రవేశించెను. ఈ సైన్యము ఫారాన్ వనములోకి ప్రవేశించునప్పటికి దీని సంఖ్య హజ్రత్ సులైమాన్ ప్రవక్త చేసిన భవిష్యవాణి ప్రకారం 10వేలకు చేరుకొనెను. ఒకవైపు మదీనా నుండి ముస్లింల సైన్యము మక్కావైపు బయలుదేరగా, మరోవైపు మక్కా ప్రజలకు ముస్లింలు ఏలాంటి చర్యలు చేపట్టుచున్నారో తెలియక ఆయోమయంలో పడిరి. పైగా రహాస్యముగా బయలు దేరిన సైన్యం వలన ఏర్పడిన స్తబ్ధత వలన మక్కావారు మరింత ఆందోళనకు గురికాసాగిరి. అందుచేత ముస్లింలు ఏం చేయుచున్నారో తెలుసుకొనుటకు మరల అబూసుఫ్యాన్‌ను మక్కా వారు మదీనాకు పంపుటకు నిశ్చయించుకొనిరి. ఇటు అబూ సుఫ్యాన్ తన సహచరులతో ముస్లింల కదలికలను కనిపెట్టుటకు మదీనాకు వెళ్ళు ఉద్దేశంతో ఆరోజు రాత్రి వేళ మక్కా నుండి ఒకమైలు దూరం బయటికి రాగానే దగ్గరలో ఉన్న అడవియంతయు మంటలకు ఆహుతి అగుచున్నట్లు కనిపించెను. ఇందుకు కారణం తమ గుడారాలన్నింటి ముందు మంటను రాజేయాలని సైన్యాధిపతులకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞాపించిరి. ఆ అడవిలో 10వేల మంది సైన్యం కోసం ఏర్పాటు చేసిన గుడారాల ముందు రాజేసిన మంటలు ఎంతో భయంకరమైన దృశ్యాన్ని సృష్టించెను. కావున ఆ మంట రహస్యమును తెలుసుకొనుటకు అబూ సుఫ్యాన్ తన అనుచరులతో ఆ అడవివైపు వెళ్ళగా దూరం నుండి వారికి సైనిక గుడారములు కనిపించసాగెను. ఈ సైన్యం ఎవరిది?, ఎక్కడి నుండి వచ్చినది? అని అబూ సుఫ్యాన్ తన సహచరులను అడుగగా వారు వివిధ జాతుల పేర్లను తెలిపెను. అందుకు అతడు ఆయా జాతుల వారికి అంత పెద్ద సంఖ్యలో సైన్యంలేదని అబూసుఫ్యాన్ తన సహచరులకు బదులిస్తూ బహుశా ఇది ఆకాశం నుండి దిగి రావచ్చునని ఊహించుకోసాగిరి. వారు సంభాషించుకొనుచున్న తరుణంలోనే ఎవరో అతనిని అబూ హన్జల! ( ఇది అబూ సుఫ్యాన్ మరోపేరు) అని పిలిచిరి. అందుకు అతడు అబ్బాస్ ! నువ్వు ఇక్కడ ఏమి చేస్తున్నావు? అని ఆశ్చర్యమును వ్యక్తపర్చెను. అందుకు హజ్రత్ అబ్బాస్ (రజి) ! ఇది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యం. మీరు ఏదేని కుతంత్రములకు పాల్పడుటకు ప్రయత్నించినచో పరాజయము, అవమానము రెండు మీ వాకిట్లోనే ఉన్నవనే విషయమును మరవకూడదని వారికి హెచ్చరించి మీరు వెంటనే హుజూర్ (స) సన్నిదిలో హాజరు కాగాలరని వారిని బలవంతముగా ఒప్పించినను అబూసుఫ్యాన్ ఆలోచనలో పడిపోయెను. అందుకు హజ్రత్ అబ్బాస్! (రజి) వెంటనే అతనిని తన ఒంటెపైకి బలవంతముగా లాగుకొని దాని వేగముగా పరుగెత్తించి హుజూర్ (స) సన్నిధిలో చేర్చిరి. ఒక వైపు ఈ పరిస్థితులను చూస్తుండగా అబూసుఫ్యాన్‌కు గతం మొత్తం ఒక్కసారి కన్నుల ముందు కదులాడసాగెను. 7 సం॥ క్రితం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తన ఒక మిత్రునితో కలసి మక్కా నుండి వెళ్ళిపోవునట్లు మక్కా వారు ఎన్నో దుశ్చర్యలకు పాల్పడిరి. పైగా ఒక సందర్భములో వారి(స)ని హతమార్చుటకు కూడ పన్నాగం పన్నిరి. కాని 7 సం॥ కాలం పూర్తి కాక ముందే నేడు వారు 10వేల మంది పరిశుద్ధాత్మలు కలిగినటువంటి సైన్యంతో మక్కాపై దౌర్జన్యంతో, హింసతో దాడి చేయకుండా సమంజసమైన పద్ధతిలో యుద్ధం చేయుటకు మక్కావైపు వచ్చిరి. నేడు వారి (స) సైన్యంను ఎదుర్కొను శక్తి సామర్థ్యములు అరబ్‌కు చెందిన ఏ ఇతరజాతుల వారికి లేవని వారు గ్రహించారు. ఫలితముగా అతనిలో ఒక రకమైన భయము, భీతి, ఆందోళన, ఆవేధన కలుగడం వలన అతడి నోటి వెంట ఏ ఒక్క మాట కూడ రాకుండెను. అబూసుఫ్యాన్ ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ (రజి) తో అబ్బాస్! ఈ రాత్రి అబూసుఫ్యాన్‌ను నీ వెంటతీసుకవెళ్ళి ఉదయం వేళ నా ముందు ప్రవేశపెట్టుమని సూచించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచనల మేరకు హజ్రత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌ను తన వెంట తీసుకొని వెళ్ళి ఉదయం ఫజర్ నమాజ్ తరువాత హుజూర్ (స) వద్దకు తీసుకవచ్చిరి. అప్పుడు హుజూర్ (స) ఓ అబూసుఫ్యాన్ ! అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవంలేదను విషయం మీకు ఇంకా అర్థం కాలేదా ? అని ప్రశ్నించిరి. అందుకు అబూసుఫ్యాన్ ఓ రసూలుల్లాహ్! నా తల్లిదండ్రులు మీ కొరకు సమర్పితులగుదురు గాకా!.

( 15వ పేజిలో చదువుము.)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz